VISALAANDHRA, VIJAYAWADA Phone 6370

ఉదయం

# విశాలాంధ్ర

Regd No. H. 203

సంపుటి 16, సంచిక 120 ] విజయవాడ 23—7—1966 శనివారం [6 పేజీలు 10 పై.

విశాలాంధ్ర

చందా వివరాలు

| | పేషెంటుద్వారా | పోస్టుద్వారా |
|---|---|---|
| సంవత్సరం | రు. 38 00 | రు. 45 00 |
| ఆరు మాసాలు | 19 00 | 22 50 |
| మూడు మాసాలు | 9 75 | 11 25 |
| ఒక మాసం | 3 25 | 3 75 |

### కాకినాడలో హర్తాళ్

కాకినాడ, జూలై 22

కాకినాడలో నేడు వ్యాపారులు హర్తాళ్ జరిపారు. కేంద్ర ఆహార కల్తీ నిరోధక చట్టాన్ని అమలు జరుపుతున్న తీరుకు నిరసనగా ఈ హర్తాళ్ జరిపారు.

# తొమ్మిది రోజులుగా ఉత్తర ప్రదేశ్ ప్రభుత్వోద్యోగుల సమ్మె

## పెక్కు కేంద్రాలలో న్యాయస్థానాలు, ప్రభుత్వ కార్యాలయాలు, పూర్తిగా బంద్

## జూలై 26 న దేశమంతటా కేంద్ర ఉద్యోగుల ప్రదర్శనలు

### తాత్కాలిక జీవనభృతి దినోత్సవంలో 22 లక్షలమంది పాల్గొనగలరని ప్రకటన

తిరువనంతపురం, జూలై 22

జూలై 26 న దేశవ్యాప్తంగా 22 లక్షలమంది కేంద్ర ప్రభుత్వోద్యోగులు తాత్కాలిక జీవనభృతి కోర్కెల దినోత్సవాన్ని పాటించనున్నారని, ఆ రోజున బహిరంగ సభలలు, ఊరేగింపులు జరుపుతారని కేంద్ర ప్రభుత్వోద్యోగుల సమాఖ్య కార్యదర్శి శ్రీ ఇ ఎస్. జోసెఫ్ నేడిక్కడ పత్రికా విలేకరులకు తెలిపారు.

ఆగస్టు 13, 14 తేదీలలో జరుగనున్న సమాఖ్య జాతీయసమితి సమావేశంలో తమ తత్తు కార్యక్రమాన్ని రూపొందిస్తామని తెలిపారు.

కరువుభత్యం కమిషన్ నియామకం పట్ల ఉద్యోగులు అసంతృప్తితో నున్నారని సమస్యను వాయిదా వేయడానికి, దాటవేయడానికి ప్రభుత్వం బుద్ధిపూర్వకంగా చేసిన ప్రయత్నమని తెలిపారు.

తొలిపరిశ్రమలాంటి పారిశ్రామికసంస్థలలో చేసినట్టుగా జీవనవ్యయసూచికి కరువు భత్యాన్ని సంబంధం మంచిదే. ఇది అందులు జరిగి ధరలను ప్రభుత్వం అదుపుచేసు గలిగితే దేశార్థిక పథన పలుపున తోడ్పడుతుందని ఆయన అన్నారు.

(పతిపక్ష కరువుభత్యాన్ని) పెంచడానికి బదులుగా చౌకదుకాణాల ద్వారా తీసుకునే సరకుల వస్తువులను సరఫరా పొరపాట్యాన్ని కల్పించలేకపోవ్యోగులు సంతృప్తి పడతారా? అని ఒక విలేకరి ప్రశ్నించగా, దానికి తమ అభ్యంతరం లేదని అయితే గతంలో బజారులో ధరలకన్న స్టోర్సులలో కొన్ని వస్తువులను అధిక ధరలకు అమ్మకం చేశారని తెలిపారు.

ఉన్నత స్థాయిలో పలువురిగలిగిన ఒక పెద్ద వర్గం అవినీతి వన్నును ఎగవేస్తున్నదని పేర్కొన్నారు.

## అమలాపురంలో రంపపుమిల్లు కార్మికుల సమ్మె

అమలాపురం, జూలై 22

వెంకటేశ్వర రంపపుమిల్లులో తొలగించిన కోత కార్మికుడు శ్రీ కరంసీ పేర్లను తిరిగి ఉద్యోగంలో పెట్టకోవాలని నేడిక్కడ రంపపుమిల్లు కార్మికులు సమ్మెను ప్రారంభించారు.

"అమ్మా! ఈ సాలెగూటి అట్టాకుటింది నక్కగా లైసెంసిచేసిన కాగుబిల్లి ఉన్నా నేమిటే? ఎంపక్కా పీ కాస్త తీసికొని తెల్లకాగితంలోపెట్టి సైంపేబుల్ కాగుబిల్లా!"

"దండీకాదోయ్! ఆ కాగుబిల్లి ఏమి అనుకొన్నావ్? అవి కాగుతత్తా ఎప్పుటికీ కాదాలిన్నను. ఒకటి రేషనుకాగు, రెండోది పాలకాగు, మూడోది వంటకాల కాగు. నాలుగోటి....."

"ఇంక చెప్పొద్దులే అమ్మా!"

## ప్రభుత్వం తన వైఖరిని మార్చుకోకపోతే పోరాటం మరో రూపం ధరించగలదని ఉద్యోగుల సంఘ నాయకుల హెచ్చరిక

లక్నో, జూలై 22

తొమ్మిది రోజులుగా సాగుతున్న ఉత్తరప్రదేశ్ ప్రభుత్వోద్యోగుల సమ్మె నిన్న అలిఘర్, బులాంద్‌షహర్, మథుర జిల్లాలకు వ్యాపించింది. బెరైలీలో 5 వేలమంది ప్రభుత్వోద్యోగులు సమ్మె చేస్తున్నారు. అలహాబాద్ హైకోర్టు రోజువారీ పని పూర్తిగా ఆగిపోయింది మామూలుపరిస్థితి ఏర్పడేవరకు కోర్టును మూసివేయవలసిందిగా న్యాయవాదుల సంఘం సూచించింది.

సమ్మెను ప్రభుత్వం పరిష్కరించకపోతే, ఈ పోరాటం మరొక రూపు ధరించవచ్చునని అఖిలభారత రాష్ట్ర ప్రభుత్వోద్యోగుల సమాఖ్య ప్రతినిధులు ప్రభుత్వాన్ని హెచ్చరించారు

23 వ తేదీ లోగా పనిలోకి చేరకపోతే కఠిన చర్యలు తీసుకోగలమని ప్రభుత్వ ప్రతినిధి ప్రకటించారు. కాగా, ఈ బెదరింపులకు భయపడేదిలేదని ఉద్యోగుల సంఘాధ్యక్షుడు ఘోష్ మరొకప్రకటన చేశాడు

అఖిలభారత రాష్ట్ర ప్రభుత్వోద్యోగుల జాతీయ సమితి ఉత్తర ప్రదేశ్ ప్రభుత్వోద్యోగులపై జరిపిన లాఠీఛార్జిపై విచారణ జరుపడానికి వీరిని నియమించింది.

(పతినిధులపేర్లు శ్రీ రఘువీర్ దిల్లాన్, శ్రీ యోగేశ్వర్‌ఘోష్, ఉభయ (పతినిధులు నేడిక్కడ పత్రికలవారితో (పసంగిస్తూ, రాష్ట్ర (పభుత్వ ఆదేశాన, వాస్తవమైన, సామరస్య పూర్వకమైన వివాదాన్ని ఆవలంబించిపుంటే ఉత్తరప్రదేశ్‌లో నేటి అవాంతరస్థితి నివారించబడి పుండేదని.

ఈ పరిస్థితిని కేంద్ర హోం మంత్రి శ్రీ జి. యల్. నందాకు తెలియ చేయడానికి తాము ఢిల్లీ వెడుతున్నామని చెప్పారు. ఈ సమస్యపై జోక్యంచేసికొన వలసిందిగా తెలియ చేయగలమని అన్నారు.

### ప్రధాని (ప్రభృతులకు టెలిగ్రామ్‌లు

తమ సమస్యపై తోడ్పాటు చేసికొని, పరిస్థితిని విషమింప చేయకుండా వుండాలని కోరుతూ (ప్రభుత్వోద్యోగులు (ప్రధాన మంత్రి ఇందిరా గాంధీకి, హోం మంత్రి నందాకు కాంగ్రెస్ అధ్యక్షుడు కామరాజ్‌కు టెలిగ్రామ్‌లు యిచ్చారు.

జూలై 15 కు పూర్వం వున్న (ప్రాథమిక పై తమ డిమాండ్లను పరిశీలించాలని యీ టెలిగ్రామ్‌లో తెలియచేశారు

అసహాయకరమైన, అహంకారపూరితమైన రాష్ట్ర (ప్రభుత్వ వైఖరి పరిస్థితిని మరింత చిక్కుగా తయారుచేసిందని వారు తమ టెలిగ్రాంలో చెప్పారు.

### విస్తరిస్తున్న సమ్మె

నేటికి 8 రోజులుగా నిరాటంకంగా సాగుతున్న రాష్ట్ర సమ్మోద్యోగుల సమ్మె, అలీఘర్, బులంద్‌షహర్, మథుర జిల్లాలకు విస్తరించింది.

ఇతర జిల్లాల్లో సమ్మె కొనసాగుతూనే వుంటని ఇక్కడకు అందిన వార్తలనుబట్టి తెలుస్తున్నది. లక్నోలో, మరి రెండు శాఖల (అమ్మకం పన్ను రెవెన్యూశాఖ) ఉద్యోగులు సమ్మెలో చేరారు. ఇతర కార్యాలయాలలో పని స్థగితమైపోయింది.

డెహ్రాడూన్, ముజఫ్ఫరినగర్ మధ్య, సహారన్‌పూర్, ముజఫ్ఫర్‌నగర్ మధ్య (ప్రభుత్వ బస్సులు ఈ రోజు కూడా మూలబడినాయి. అలహాబాదు, కాన్పూర్, వారణాశి, అలీఘర్, బరేలీ, (ప్రతాపగఢ్, బులంద్‌షహర్‌లలో బస్సులు పూర్తిగా నిలిచిపోయాయి. కొన్ని నగరాలలో తాత్కాలికంగా నడుపుకోవానికి అనుమతులు యిచ్చారు.

### (ప్రభుత్వోద్యోగ నాయకుల ఆస్తులు స్వాధీనం

ముగ్గురు (ప్రభుత్వోద్యోగుల నాయకుల ఆస్తులను నేడు రాష్ట్ర (ప్రభుత్వం స్వాధీన పరచుకొని, రిసీవర్లను నియమించింది.

ఈ ముగ్గురు నాయకులు, రాష్ట్ర (ప్రభుత్వోద్యోగుల సంయుక్త సమితి సభ్యులు వీరిపేర్లు. శ్రీ వి. యస్ అల్లా, శ్రీ వీర బహదూర్, శ్రీ పద్మాకర త్రివాటీ.

లక్నోలో యీ ఉదయం బస్సును అడ్డగించారన్న ఆరోపణకింద, యిద్దరు కోర్టు రవాణా కార్మికులను అరెస్టుచేశారు.

### అలీఘర్‌లో 94 శాతం ఉద్యోగుల గైరుహాజరు

అలీఘర్‌లో 94 శాతం ఉద్యోగులు తమ

(మిగతా 8 వ పేజీలో)

## సంజీవరెడ్డి వర్గీయులకు ముఖ్యమంత్రి సవాలు

### రాజీనామాలు ఇచ్చేవారు తొందరగా యివ్వాలట

హైదరాబాద్, జూలై 22

ఆంధ్రప్రదేశ్ మంత్రివర్గం నుంచి రాజీనామా చేయాలని ఎవరైనా కోరుకొంటూ వుండే, వారు ఆ పని త్వరగా చేయడం మంచిదని, ఈ విషయంలో వారిఅభిలాషను తానెన్నటికీ తిరస్కరించబోనని ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి ఢిల్లీనుంచి నేడిక్కడకు తిరిగి వచ్చిన వెంటనే పత్రికా విలేకరులతో మాట్లాడుతూ పేర్కొన్నారు.

రాజీనామా యివ్వదలచుకొన్నవారి కాంగ్రెస్ అధిష్ఠానవర్గంకూడా అడ్డు రాబోదని ఆయన తెలిపారు.

తాను ఢిల్లీలో (ప్రధాన మంత్రితోను, కాంగ్రెసు అధ్యక్షునితోను, ఇంకా అనేక మంది ముఖ్య మంత్రులతోను చర్చలు జరిపానని, వారిలో ఎవరూ ఆంధ్ర మంత్రివర్గంలో మంత్రిత్వ శాఖల పునర్విభజన గురించి (ప్రస్తావించ లేదని శ్రీ బ్రహ్మానందరెడ్డి అన్నారు.

రాష్ట్రంలో పరిపాలన నిష్పక్షపాతంగా జరిగేట్టు చూడవలసిన బాధ్యత తనదని ముఖ్యమంత్రి అన్నారు.

## మార్క్సిస్టు కమ్యూనిస్టు పార్టీకి రాజీనామా

పామిడి, జూలై 22

అనంతపురంజిల్లా పామిడి కొండాపురం గ్రామ మార్క్సిస్టు కమ్యూనిస్టులకు సభ్యుడు శ్రీ తె. బయిపరెడ్డిగారు పార్టీ సభ్యత్వానికి రాజీనామా నిచ్చారు.

(ప్రస్తుత చేశ పరిస్థితులను, గ్రామ పరిస్థితులను, (ప్రజాఅవసరాలను తీర్చుటకు అనుగుణంగా పార్టీ కార్యక్రమం లేదనీ, నిబంధనావళికి విరుద్ధంగా పార్టీ (ప్రవర్తించడం చేత రాజీనామా నిస్తున్నట్లు ఆయన తెలిపారు.

## ప్రజలకు మేలుకూర్చని కాంగ్రెసు పాలన

### ఆచార్య వినోబాభావే విమర్శ

మాంఘీర్, జూలై 22

(ప్రజలకు కాంగ్రెస్ పాలకులు చేసిన వాగ్దానాలను పాటించడంలో పూర్తిగా విఫలులయ్యారని ఆచార్య వినాబాభావే ఇక్కడకు సమీపానగల సాహెబ్‌పూర్‌లో జరిగిన బహిరంగసభలో (ప్రసంగిస్తూ విమర్శించారు.

సామాన్య (ప్రజల కనీస అవసరాలను వారు తీర్చలేక పోయారు. దేశ సంపద పెరిగినప్పటికీ, నకు సంపదే లేనందున సామాన్య (ప్రజలకు మేలు కలుగలేదని ఆయన విమర్శించారు.

## రూపాయి విలువ తగ్గింపు తర్వాత ఎగుమతులు రు 100 కోట్ల మేరకు తరుగుదల

న్యూఢిల్లీ, జూలై 21

రూపాయివిలువ తగ్గింపు అనంతరం భారత ఎగుమతులు 100 కోట్ల మేరకు పడిపోయాయని కేంద్ర వాణిజ్యశాఖద్వారా తెలుస్తూంది.

ఈ సంవత్సరంలో ఎగుమతులు ఇంకా తగ్గిపోయే సూచనలుకనిపిస్తుండగా (ప్రణాళిక సంఘం చెప్పే ఎగుమతి లక్ష్యాలు పరిధిగా నెరవేరుతాయని వాణిజ్యశాఖ (ప్రణాళిక సంఘాన్ని నూటిగా అడిగింది (ప్రణాళిక సంఘానికి, కేంద్ర వాణిజ్యశాఖకు మధ్య ఎగుమతి అంచనాలలో తేడా దాదాపు రు 7 వేల కోట్లవరకు ఉంది. రూపాయి విలువ తగ్గింపు అనంతరం మారకం విలువ మూడుశాతం రు. 4500 కోట్లవరకు ఈ తేడా ఉంది.

రూపాయి విలువ తగ్గింపుతో వాణిజ్యంలో ఏర్పడిన అస్తవ్యస్త పరిస్థితివలన ఈ ఎగుమతుల హెచ్చుదల ఏర్పడిందని కేంద్ర వాణిజ్యశాఖ అభిప్రాయపడుతుంది. రూపాయి విలువ తగ్గింపు తరువాతి అరువారాలలో అసలు ఎగుమతులు చాలా మందకొడిగా సాగాయి.

రూపాయి విలువ తగ్గింపు అనంతరం తేమాసు ఎగుమతి విలువ కూడా పడిపోయింది. జనవరి ఎగుమతులను కూడా ఇదే పరిస్థితి వర్తించుతుంది.

### మన ఉల్లిపాయల ఎగుమతులకు ఏర్పడిన ప్రమాదం

కొలంబో, జూలై 22

రూపాయి విలువ తగ్గింపుతో మన దేశం నుంచి ఎగుమతులు పెరగగలవంటూ (ప్రచారం చేస్తున్న (ప్రభుత్వ (ప్రకటనలు ఎంత నత్యమారమో, ఇప్పుడు స్పష్టమవుతున్నది. మన దేశంలో ఎండే ఉల్లిపాయలకు సింహళంలోగల మార్కెట్టు రూపాయి విలువ తగ్గింపు తర్వాత

రూపాయి విలువ తగ్గింపు పుణ్యమాఅంటూ, తగ్గిపోయే (ప్రమాదం ఇప్పుడేర్పడింది.

రూపాయి విలువ తగ్గింపు అనంతరం మనం ఎగుమతి చేసే ఉల్లిపాయల ధరలు పెరిగాయి. దానితోసింహళంలోనిఉల్లిపాయల వ్యాపారులు లెబనాన్ నుంచి ఉల్లిపాయలను దిగుమతి చేసుకొంటున్నారు.

మన దేశపు ఉల్లిపాయల ధర టన్నుకు 27 స్టెర్లింగులు కాగా, లెబనాన్ ఉల్లిపాయల ధర టన్నుకు 24 స్టెర్లింగులు మాత్రమేనని సింహళ వ్యాపారులు తెలుపుతున్నారు.

సాలీనా 60 లేక 70 వేల టన్నుల ఉల్లిపాయలు భారతదేశంనుంచి సింహళానికి ఎగుమతి అవుతున్నాయి.

లెబనాన్‌నుంచి 4500 టన్నుల ఉల్లిపాయలు దిగుమతి చేసుకొనవానికి సింహళ వ్యాపారులు ఇప్పుడు ఒప్పందం చేసుకొన్నారు.

## పెకింగ్‌లో 10 లక్షలమందితో వియత్నాంసంఘీభావప్రదర్శన

పెకింగ్, జూలై 22

అమెరికా సామ్రాజ్యవాదుల దురాక్రమణకు వ్యతిరేకంగా పోరాడుతున్న వియత్నాం (ప్రజలపట్ల సంఘీభావ సూచకంగా, చైనా రాజధాని పెకింగ్‌లో 10 లక్షలమంది (బ్రహ్మాండమయిన (ప్రదర్శన జరిపారు.

మావో సేటుంగ్, హోచిమిన్‌ల చిత్రాలు పేలాడిగా ఈ సందర్భంలో (ప్రదర్శించారు.

గత ఏడాది ఫిబ్రవరి తర్వాత పెకింగ్‌లో యింతపెద్ద (ప్రదర్శన జరగటం ఇదే మొదలు. ఉత్తరవియత్నాంపై గత ఫిబ్రవరిలో మొదటిసారి అమెరికా విమానదాడులు (ప్రారంభించినప్పుడు ఇంత (ప్రదర్శన జరిగింది.

ఈ (ప్రదర్శనలు నుడేశించి చైనా ఉపప్రధాని టావోమూ టీర్వోపన్యాసం చేస్తూ, అమెరికా దురాక్రమణదారులకు వ్యతిరేకంగా వియత్నాం (ప్రజలతో భుజం భుజం కలపి పోరాడడానికి చైనా (ప్రజలు సిద్ధంగా ఉన్నారని చెబుతూ, వియత్నామ్‌కు వ్యతిరేకంగా జరుగుతున్న అమెరికా దురాక్రమణతో సోవియట్ నాయకులు మిలాఖత్ అయ్యారని విమర్శించారు. భారత (ప్రధానుల ద్వారా అమెరికన్లతో సోవియట్ నాయకులు సహకరిస్తున్నారని నిందారోపణలు చేశారు

## హానోయ్‌తో కలిసి అమెరికాపై దెబ్బతీయడానికి చైనా సంసిద్ధత

### అధ్యక్షులు లీ షావ్‌చీ ప్రకటన

హాంగ్ కాంగ్, జూలై 22

వియత్నామ్‌లో అమెరికన్‌లపై ఉత్తర వియత్నామ్‌తో కలిసి దెబ్బతీయడానికి చైనా సిద్ధంగా వుందని చైనా అధ్యక్షులు లీషావ్‌చీ నేడు ప్రకటించారు.

లీషావ్‌చీ (ప్రకటనను పెకింగ్ రేడియో (ప్రసారం చేసింది.

"అమెరికా దురాక్రమణదారులపై కలిసి దెబ్బతీయడానికి ఎప్పుడు ఏ పద్ధతులు అవసరమో చైనా (ప్రజలు, వియత్నామ్ (ప్రజలు దాన్నారో, అలాంటి పద్ధతులు తీసుకోవాలన్న నిర్ణయానికి చైనా (ప్రజలు వచ్చారు. అందుకు అన్ని (ప్రయత్నాలు పూర్తి అయ్యాయి" అని లీషావ్‌చీ తన (ప్రకటనలో పేర్కొనారు.

వియత్నామ్‌పై అమెరికా జరుపుతున్న దురాక్రమణ, తనపై జరుపుతున్న దురాక్రమణగానే చైనా పరిగణిస్తున్నదని ఆయన తన (ప్రకటనలో పునరుద్ఘాటించారు.

(ప్రత్యక్ష విషయంలో పాలుపంచుకోవడం అవసరమైనా, పాలుపంచుకోవడం అవసరమైనా అమెరికనులను తరిమి వేయడానికి ఆయన హెచ్చరించారు.

వియత్నామ్ (ప్రజల పక్షాన పోరాడుతోన్నవారితో చైనా (ప్రజలు మమాత్తరమైన కాంక్షను త్యాగాలు చేయడానికి సిద్ధంగా వున్నారని ఆయన అన్నారు.

## చైనా చేసిన సరిహద్దు అతిక్రమణలు

### ఢిల్లీ తీవ్ర అభిక్షేపణ

న్యూఢిల్లీ, జూలై 22

ఈ సంవత్సరం మే 11, జూలై 18 తేదీల మధ్య చైనా సైనికులు భారత భూభాగాన్ని అనేకసార్లు అతిక్రమించినందుకు భారత (ప్రభుత్వం చైనా (ప్రభుత్వానికి తీవ్రమైన ఆక్షేపణ తెల్పింది

పట్టణ రంగంలోని వాస్తవ అధీన రేఖను, మధ్య, మధ్య రంగాలలోని అంతర్జాతీయ సరిహద్దు రేఖను చైనా సైనికులు కొత్తగా అతిక్రమించడం పట్ల తీవ్ర నిరసనను తెలుపుతూ విదేశాంగ శాఖ, చైనా (ప్రభుత్వానికి జూలై 21 వ తేదీన ఒక పత్రాన్ని పంపింది.

## ప్రభుత్వానికి, రేవు కార్మిక నాయకులకు మధ్య అంగీకారం

న్యూఢిల్లీ, జూలై 22

జూలై 25 వ తేదీనుండి సమ్మె చేయాలనే నిర్ణయానికి దారితీసిన సమ్మె నోటీసును ఉపసంహరించుకొన్నట్లు నేడిక్కడ తెలియ వచ్చింది.

## సమ్మె నోటీసును ఉపసంహరణ

న్యూఢిల్లీ, జూలై 22

జూలై 24 నుంచి దేశ వ్యాప్తంగా సమ్మె చేయడానికి అఖిలభారత రేవుకార్మిక సంఘం యిచ్చిన నోటీసును ఉపసంహరించుకొన్నట్లు నేడిక్కడ తెలియ వచ్చింది.

## అవినీతి అవతారాలు 55 రకాలు

జైపూర్, జూలై 22

రాజస్థాన్ నిఘాసంఘం నిర్వహించిన దర్యాప్తువల్ల రాష్ట్ర (ప్రభుత్వశాఖలలో 55 రకాల అవినీతి చర్యలు నిరాటంకంగా సాగుతున్నట్లు వెల్లడైంది.

పన్నుగానం కోసమని కేటాయించిన భూములను, సాగుకు రుణాలు చేయటంనుండి, డబ్బుతీసికొని హత్యానేరాలను సైతం కప్పిపుచ్చేందుకు సాగుతున్న (ప్రయత్నాలవరకు ఈ అవినీతి చర్యలలో పేర్కొనబడ్డాయి.

డబ్బుకోసం, గృహనిర్మాణ అవసరాల కోసం పెట్టుకొన్న దరఖాస్తులను తొక్కిపెట్టటం. చెక్కులకు నోటీసులు జారీచేయటం, చేతివాటాలు అన్నిపాట్ల అమ్మకంలో పక్షపాతం (ప్రదర్శించడంవంటి సంఘటనలను పెక్కింటిని ఈ నివేదికలు పేర్కొన్నాయి.

నేర్పుబట్టు కేసులను త్వరితంగా పరిష్కరించడానికిలేకపోయినందువల్లనూ, చూచికి సంబంధించిన అనేక ఫైళ్లలను ఆయా వ్యక్తులను ఇచ్చేటప్పుడు, దిగ్భ్రాంతి పడుతున్న వస్తువులను వైద్య తమకు అర్థిల్లు దస్తావేజుల ద్వారానూ డబ్బు గుంజడం జరుగుచున్నట్టు ఈ నివేదిక తెలియజేసింది.

పంజూరు చేయబడిన పథకాల ఏమయిందో గ్రామస్థులు నుండి అడ్వాన్సు వసూలు చేయటం జరిగిందనీ, అయితే ఆ డబ్బు దుర్వినియోగం చేయబడిందని తనసంఘం వెల్లడించింది. రేషన్షాపులలో తప్పుడు సమాచారం తప్పుడు 'ఎంట్రీలు' సర్వసాధారణంగా జరుగుచున్నాయని తెల్పారు.

కొలుపుతాలను రైతులకు ఇవ్వడంలో జాప్యం, చేయడం, ఇంజక్షన్లలో కేటాయింపులో అక్రమాలు జరుగుతున్నట్టు తెల్పారు. అధికార హోదాను దుర్వినియోగపరచుటను చొకగా తీసివేయడం, కోర్టులలో కేసులను వాయిదావేయించినందుకు కోర్టు ఎజెంటు నుండి డబ్బు గుంజడం జరుగుతున్నది.

అక్రమంగా సాగుచేసుకుంటున్నవారి నుండి లంచాలు తీసుకోవడం, చివరకు (ప్రయాణ భత్యం బిల్లులు మెడికల్ బిల్లులను మంజూరు చేయడానికి వైద్యకొంతమంది (ప్రభుత్వోద్యోగులు లంచాలు తీసుకొన్న సందర్భాలు కన్నాయని ఈ సంఘం వెల్లడించింది.

పర్మిట్లు ఇవ్వడంలో మోసాలు ఇవ్వడం, పోలీసు శాఖలో కేటాయింపు కానిస్టేబుళ్ళ నియామకాలలో పక్షపాతం కానిస్టేబుళ్ళ నియామకాలలో పక్షపాతం వెలిగొనబడినట్లు తెల్పింది.

పట్టణ అభివృద్ధి (ప్రణాళిక భూమిని కాజేయడం, భూమి వ్యక్తులు పేరుతో అక్రమాలు, ఇంజనీరింగ్ కాలేజీలు, ఇంజనీరింగ్ పాలిటెక్నిక్ దీపాలు వెలిగించడంవంటివి లైసెన్సులు ఇవ్వడాన్ని లంచం కావాల్సింది. నీటిని పంపిణీచేయడం నీటి పారుదల అక్రమాలు వైతులను పీడించి లంచం తీసుకొన్న ఘటనలను కూడా ఈ సంఘం పేర్కొన్నది.

## చైనా సరిహద్దు అతిక్రమణలు

### ఢిల్లీ తీవ్ర అభిక్షేపణ

న్యూఢిల్లీ, జూలై 22

ఈ సంవత్సరం మే 11, జూలై 18 తేదీల మధ్య చైనా సైనికులు భారత భూభాగాన్ని అనేకసార్లు అతిక్రమించినందుకు భారత (ప్రభుత్వం చైనా (ప్రభుత్వానికి తీవ్రమైన ఆక్షేపణ తెల్పింది

పట్టణ రంగంలోని వాస్తవ అధీన రేఖను, మధ్య, మధ్య రంగాలలోని అంతర్జాతీయ సరిహద్దు రేఖను చైనా సైనికులు కొత్తగా అతిక్రమించడం పట్ల తీవ్ర నిరసనను తెలుపుతూ విదేశాంగ శాఖ, చైనా (ప్రభుత్వానికి జూలై 21 వ తేదీన ఒక పత్రాన్ని పంపింది.

పద్మనాభం
80 వ. రోజు
రేఖా, మురళి అర్పిన
పార్టీ పిల్లలు

విశాలాంధ్ర

# ఆసియా రాజ్యాలను కమ్యూనిస్టు వ్యతిరేక దేశాలుగా చేసేందుకు అమెరికా కుట్రలు

## ఆకాశ హర్మ్యాలు

అయ్యవార్లంగారేమి చేస్తున్నారండీ అంటే చేసిన తప్పులను సవరించుకుంటున్నారని ఒక సామెత ఉంది.

కాని ఘన కాంగ్రెసు మంత్రులు చేస్తున్న పని అంతకంటే ఘనమైనది. చేసిన తప్పునే తిరిగి చేస్తూండటం, పునాదులు కదలిపోతున్న ఆకాశ హర్మ్యాలపై పథకాలు వేస్తూ, ఏదో సాధించినన్నట్లు తమను మోసపుచ్చుకుంటూ ప్రజలను మోసపుచ్చుచూడటం.

1 లక్ష టన్నుల బియ్యంతో కేంద్రంలో ఒకనిధిని ఏర్పరచాలని కేంద్ర ప్రభుత్వం ఒక పథకం వేస్తున్నదని ఢిల్లీవార్త.

ఆ ధాన్యం ఎక్కడనుండి సేకరించాలి? తమ వద్దనున్న అదనపు బియ్యాన్ని కేంద్రానికి ఇవ్వటానికి రాష్ట్రాలు సిద్ధంగా ఉన్నయా? అసలు బియ్యంపంట ఎలా ఉంది? ఈ సంవత్సరం ఎలా ఉండబోతున్నది?

అనుకున్నదాని కంటె ధాన్యం పంట తక్కువగా పండటం మనకు గత మూడేండ్లుగా మామూలైంది. గత సంవత్సరంకంటె ఈ ఏడు అనగా 1965-66 లో 7 కోట్ల 30 లక్షల టన్నుల ఆహారధాన్యాలు తక్కువగా పండాయని మూడు రోజుల క్రితం ఆహార మంత్రి సుబ్రహ్మణ్యం ప్రకటించారు. ఈ సంవత్సరం మొన్నటిదాకా పెక్కు రాష్ట్రాలలో వర్షాలు లేవు. ఇప్పుడిప్పుడే ప్రారంభమైనాయి వర్షాలు కురవగానే కాదు. విత్తనాలు పడి నప్పటినుండీ పంట చేతికొచ్చే వరకూ ఎన్నో గండాలు దాటవలెనో తెలియనిదికాదు. ఆ తర్వాత ఆ పంటను ప్రభుత్వం సేకరించ గలగటం ఒక సమస్య.

ఈ ఏడు వర్షాలు ఆలస్యంగా ప్రారంభమై నందున, పంట ఎలా ఉంటుందో చెప్పలేమని, కనుక కేంద్రానికి తాము ఎంత బియ్యం యివ్వగలుగుతామో చెప్పలేమని పెక్కుమంది రాష్ట్ర ముఖ్యమంత్రులు ఈ పాటికే కేంద్రానికి తెలియజేశారు.

ఏ సంవత్సరమూ, పంటలో 30 శాతానికి మించి మార్కెట్లోకి రావటంలేదు. మిగతా దంతా చీకటి మార్కెట్టు ద్వారా సరఫరా అవుతున్నది. ఇక ప్రభుత్వం సేకరించేది ఎక్కడ?

పోనీ, విదేశాలనుండి బియ్యం విరివిగా దిగుమతి చేసుకునే అవకాశమేమైన ఉన్నదా?

అమెరికా నుండి గోధుమలు, తప్ప బియ్యంరావు. బర్మా కొంత బియ్యాన్ని ఇవ్వటానికి అంగీకరించినట్లు ఇటీవలనే ప్రధానిఇందిరా గాంధి-ప్రకటించారు. తాజా వార్తలనుబట్టి అక్టోబరుతో కాని బర్మా బియ్యం రాదని తెలుస్తున్నది.

మరి ఏ భరోసాతో కేంద్రం, ఇలాంటి పథకాలను వేస్తున్నది?

పరిస్థితి ఇలా నిరాశాజనకంగా ఉండగా మరొక వైపున ప్రజలను హెచ్చరిస్తూ, కేంద్ర మంత్రులు ఆశాభావ ప్రకటనలు చేస్తున్నారు. అస్సాంలో రెండు రోజులు గడిపిన ఆహారశాఖ ఉపమంత్రి శ్రీ గోవింద మీనన్ ఈ సంవత్సరం తూర్పు ప్రాంతంలో పంట అత్యధికంగా ఉండగలదంటూ ప్రచారం ప్రారంభించారు.

1 లక్ష టన్నులతో కేంద్రంలో బియ్యంనిధి అనే పథకం కూడా ఈ ప్రచారంలో ఒక భాగమే.

ఎన్నికపథకాలు ఏవో పథకాల పేరుతో ఆకాశహర్మ్యాలు నిర్మిస్తూ తామే సమస్యా పరిష్కారానికి కృషి చేస్తున్నట్లు ప్రజలను నమ్మించటానికి కేంద్ర ప్రభుత్వం బాధ్యులు పడే తాపత్రయంలో ఇదంతా ఒక భాగం.

సక్రమ భూ సంస్కరణలు అమలు జరగనిదే ఆహారోత్పత్తి పెరగదు కాంగ్రెస్ ప్రభుత్వం అమలు జరిపిన సంస్కరణల ఫలితంగా వేద రైతాంగానికి ఎట్టి భూ వసతి రాలేదు. ఆహారోత్పత్తి పెరగలేదు. రాము తల పెట్టిన భూ సంస్కరణలు సైతం సమగ్రంగా అమలు జరగలేదని ప్రభుత్వ బాధ్యులే అంగీకరిస్తున్నారు.

ఐనా సక్రమ భూ సంస్కరణల అమలుకు ప్రభుత్వం కృషి చేయదు.

పండిన పంట అంతా మార్కెట్లోకి రావాలంటే, టోకు ధాన్య వ్యాపారం ప్రభుత్వమే నిర్వహించాలి. అది జరగనంతవరకూ గోదాములలో ధాన్యం మూలుగుతూంటగానే, దేశంలో ఆహార కొరత, ఖాళీ పరిస్థితులేర్పడటమనే విచిత్ర, విషాద పరిస్థితి కొనసాగుతూనే ఉంటుంది.

ఐనా, టోకు ధాన్యవ్యాపారాన్ని ప్రభుత్వం జాతీయం చేయదు.

గ్రామీణ, పట్టణ ధనికవర్గాలు కాంగ్రెసు పార్టీ నాయకత్వానికి, వర్గబంధువులు. వారి ప్రయోజనాలకు భంగం కలిగించే పని కాంగ్రెసు నాయకత్వం ఎలా చేయగలదు?

ఇక మిగిలిందీ, కాంగ్రెసు నాయకులు చేయగలిగిందీ ఒక్కటే. పథకాలపేరుతో ఆకాశ హర్మ్యాలు నిర్మించటం, అవి కూలిపోయిన పిమ్మట బిక్షాపాత్రతో విదేశాలకు పరుగులెత్తి రుణ దాతలకు, దేశ ఆర్థిక వ్యవస్థను తాకట్టు పెట్టటానికి తయారు కావటం ఇదొక్కటే వారికి చేతనైన పని.

## అదనపు జీతాలకై టెలిగ్రాఫ్ ఉద్యోగుల డిమాండ్

జైపూర్, జూలై 21

పరిహారం దృష్ట్యా, టెలిగ్రాఫిస్టులకు రు. 150-300 స్కేలు యివ్వాలని అఖిల భారత టెలిగ్రాఫ్ ట్రాఫిక్ ఉద్యోగుల సంఘం (క్లాస్-3) డిమాండ్ చేసింది.

సంప్రదింపు ద్వారా ఈ కోర్కె సాధనకు యత్నించవలసిందిగా మహాసభ ప్రధాన కార్యదర్శిని ఆదేశించింది. అక్టోబరు 15 వ తేదీలోగా న్యాయమైన ఈ కోర్కెను ప్రభుత్వం ఆమోదించకపోతే 'నిరవధిక ప్రకారం పని' ఉద్యమానికి పిలుపు యివ్వాలని మహాసభ నిర్ణయించింది.

నిత్యావసర వస్తువుల ధరలన్నీ పెరిగిన దృష్ట్యా, వేతనంలో 15 శాతాన్ని తాత్కాలిక సహాయంగా యివ్వాలని కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల సంఘాల సమాఖ్య నిర్ణయాన్ని మహాసభ ఆమోదించింది. ఈ డిమాండ్ సాధనకు జూలై 26 న దేశవ్యాపితంగా ప్రదర్శనలు జరపాలని నిర్ణయించింది.

ఈ విషయమై, మళ్ళీ సంప్రదింపుల కోసం సమాఖ్య యత్నించాలని కోరింది.

## భారత నూనె కార్పొరేషన్ ప్రగతి

బొంబాయి, జూలై 21

భారత ప్రభుత్వ యాజమాన్యాన నడుస్తున్న ఆయిల్ కార్పొరేషన్ గత నాలుగు సంవత్సరాలలో తన ఆస్తులను, 6 కోట్ల నుండి 160 కోట్ల రూపాయలకు పెంచింది.

1962-63 నుండి, 1965-66 సంవత్సరం మధ్య భారత ఆయిల్ కార్పొరేషన్ సాధించిన ప్రగతిని సమీక్షించుకూ ఒక సంపుటిని ప్రకటించారు. భారతదేశంలోని ఆయిల్ మార్కెటింగ్‌లో, భారత ఆయిల్ కార్పొరేషన్ భాగం 4 శాతం నుండి, 30 శాతం వరకూ పెరిగింది.

1961-62 సంవత్సరంలో ఈ కార్పొరేషన్‌కు 14 లక్షలు నష్టంగా, 1965-66 సంవత్సరాలలో 4.5 కోట్లులాభంవచ్చింది. మొత్తం పెట్టుబడి ఈ కాలంలో 3 కోట్ల నుండి 18 కోట్లవరకు పెరిగింది.

## పాక్ ఆరోపణల ఖండన

న్యూఢిల్లీ, జూలై 21

ఇటీవల ఢిల్లీలో తమపై ఆర్థికాలపై పాకిస్థానేయి వచ్చిన పాక్ యాత్రికులపట్ల భారత ప్రభుత్వం అనుసరిస్తున్న వ్యవహారంపైన పాక్ పత్రికలు కొన్ని చేసిన ఆరోపణలను 'నిరాధారమైనవి' ఢిల్లీలోని అధికార వర్గాలు నేడిక్కడ త్రోసిపుచ్చాయి.

# జియావుల్ హక్

భవిష్యత్ అనియాన "చిహ్నం" అమెరికా నేను వలన విధానాన్ని విస్తరింపజేయటానికి. అనుసరించుచున్న విహారాత్మమైన, అతి సూక్ష్మమైన ఎత్తుగడలన్నీ ఇందులో గర్భితమై వున్నాయి.

ఈ నూతనసమస్యను నడిపేదాధ్యత జపాన్‌కు యివ్వబడింది. ఆత్యంత జతురత్వంతో ఈ కర్తవ్య నిర్వహణను అమెరికా, జపాన్‌కు నియోగించింది. వియత్నాం ప్రజలకు వ్యతిరేకంగా అమెరికా జరుపుతున్న పోరాటంలో జపాన్ ఎటువంటి పాత్ర వహించుతున్నదో ఈ సందర్భంగా గమనించవలసి అవసరం.

## వియత్నాంకు జపాన్ సైనిక సరఫరాలు

వియత్నామ్ యుద్ధానికి కావలసిన సరఫరాలను చేయడానికి జపాన్ పరిశ్రమకు తలను నిర్వహించాలన్నారు. అంతకంటే ముఖ్యంగా ఆసియా భవిష్యత్తు గురించి, ఇవి చర్చించాలన్నారు. ఈ విషయంలో కొంత కృషిమాత్ర ప్రారంభమైంది. అయితే ఈ కృషి తగినంతగా జరగడంలేదు. కా. కమిష్టులలో జరగవలసిన దానికి ఇది చిహ్నం. జపాను తదితర ఆసియా దేశాలు తమ ప్రాంతాలలో రక్షణ కార్యకలాపాల విషయంలో సహకరించుకోవాలని ఆశించుతున్న సూచనలు కనబడుతున్నాయి"

ఆస్పాక్ (ఆసియా పసిఫిక్ కౌన్సిల్) అమెరికా సైనిక కూటమి ఉద్యమము, ఆ ప్రాంతంలోనూ తమ నిజాయితీ పొందించబడిన సంస్థ. అమెరికా దృష్టిలో

(శ్రీ)

భవిష్యత్ అనియాన "చిహ్నం" అమెరికా నేను వలన విధానాన్ని విస్తరింపజేయటానికి. అనుసరించుచున్న విహారాత్మమైన, అతి సూక్ష్మమైన ఎత్తుగడలన్నీ ఇందులో గర్భితమై వున్నాయి.

ఈ నూతనసమస్యను నడిపేదాధ్యత జపాన్‌కు యివ్వబడింది. ఆత్యంత జతురత్వంతో ఈ కర్తవ్య నిర్వహణను అమెరికా, జపాన్‌కు నియోగించింది. వియత్నాం ప్రజలకు వ్యతిరేకంగా అమెరికా జరుపుతున్న పోరాటంలో జపాన్ ఎటువంటి పాత్ర వహించుతున్నదో ఈ సందర్భంగా గమనించవలసి అవసరం.

## వియత్నాంకు జపాన్ సైనిక సరఫరాలు

వియత్నామ్ యుద్ధానికి కావలసిన సరఫరాలను చేయడానికి జపాన్ పరిశ్రమకు బేరాలు యిప్పబడినాయి. ఈ సరఫరాలుచేసే నిమిత్తం జపాన్ పరిశ్రమ నిరంతరం విస్తరించబడుతూంది. నిహాన్ కెయిజాయి ఈ విషయంగా వ్రాస్తున్నాయి: "వియత్నామ్‌లో ఎస్కలేషన్ విషమించడంతో అమెరికా యుద్ధాన్ని విస్తరింపచేయడంద్వారా జపాన్‌పై అమెరికా యిచ్చిన సైనిక సామాగ్రి బేరాలు నిరంతరం పెరుగుతున్నాయి. జపాన్ ఉక్కు, ఇంధనాలు, ప్రేయసు పదార్థాలను తయారుచేసే యితర సరఫరాలు నిరంతరం అమెరికాకు ఎక్కిన కొరియాకు, తైవాన్‌కు వాషింగ్టన్‌లో సంబంధంవున్న ఇతర దేశాలకు ఎగుమతి అవుతున్నాయి.

1964 తో పోల్చితే గత సంవత్సరం 12 శాతం ఎక్కువ సైనిక సామాగ్రి జపాన్ నుండి ఖరీదు చేయడం జరిగింది. ఇది దాదాపు 36 కోట్ల డాలర్లకు మించింది. ఈ సరఫరాలు ఇంకా పెరిగేటట్లు ఉన్నాయి.

మరో జపాన్ పత్రిక "టోకియో షింబున్" ఇలావ్రాసింది: దక్షిణవియత్నామ్‌కు పంపుల ఎగుమతుండి పంపుగుండు సామగ్రి తుపాకులు, రాకెట్లు వరకు జపాన్ పంపుతూంది. ఈ సంవత్సరం అమెరికా సైనికులకు జపాను పంపిన సామాగ్రుల విలువ 50 కోట్ల డాలర్లను మించింది.

## ట్రేడ్ మార్కులు లేకుండా సైనిక సామాగ్రి

గత సంవత్సరం ప్రారంభించి అనేక జపాన్ కంపెనీలు అమెరికా ఆర్డర్ల ప్రకారం తమ సామగ్రులపై తమ ట్రేడ్‌మార్కులను వేయడం ఆపివేశాయి. ఈ విధంగా గుప్త తెలియని సైనిక సామాగ్రులను మొదట దక్షిణ కొరియాకు పంపించేశారు. అక్కడ నుండి దక్షిణ వియత్నామ్‌కు ఎగుమతి చేస్తున్నారు.

అదేవిధంగా తైవాన్‌కు సైనిక సామాగ్రులను ఫిలిప్పైన్స్ ద్వారాను థాయిలెండ్ ద్వారాను పంపుతున్నారు.

దక్షిణ వియత్నామ్‌లో అమెరికా పనిచేస్తున్న నాపాం బాంబులలో సుమారు 80 వంతులు జపాన్‌లో తయారుచేయబడినవే అని ఇటీవల జైజపడింది. దక్షిణ వియత్నామ్‌లో వెచ్చిస్తున్న అమెరికా సైనిక సామాగ్రులను జపాన్ ఫ్యాక్టరీలలో మరమ్మతులు చేస్తున్నారు.

సైగాన్‌వెళ్ళే అమెరికా సైనికులకు జపాన్‌లోని ఓడరేవులు హవీవ విహారాశ్రయం కీలక మార్గాలుగా ఉన్నాయి. జపాన్ రేవులలో అమెరికా సైనికులు సంక్రాంతి తీసుకుంటున్నారు. చికిత్సలు పొందుతున్నారు.

దక్షిణ వియత్నామ్‌లోని శాంతియుత ప్రశాంతకరమైన ఉత్తర వియత్నామ్ ప్రజలైన బాంబులు వేయడానికి వెళ్ళే మార్గాలు ఒకినావా విహారాశ్రయం నుండే బయలుదేరుతున్నాయి

అందుచేతనే "ఆషాయి" అనే జపాన్ పత్రిక "వియత్నామ్‌లో పోరాడుతున్న అమెరికా సైనికులు వెనుకక్షేణి యిప్పుడు జపాన్‌లో ఉంది" అని వ్రాసింది.

ఈవిధంగా జపాన్ వియత్నాం యుద్ధంలో పుష్కలంగా పాలు ఉంటూ పరోక్షంగా సైనిక సామాగ్రిలో జరిగిన సమావేశంలో "యుద్ధ ఆయుధాల విధానాలను విస్తరించాలని, "ఆస్పాక్"ను కమ్యూనిస్టు వ్యతిరేక ఉద్యమ సంస్థగాను ఉంచాలని" జపాన్ మోసపు ఉపన్యాసాలు చెప్పుకుంటూన్నా అమెరికా అనుసరిస్తున్న తదిగుడ్డర్ గొంతులకు కోసే కొత్త ఎత్తుగడలలో ఈ కపట నటనకూడా ఒక భాగమని వేరే చెప్పనవసరంలేదు.

—న్యూ ఏజ్ జూలై 17

## బెంగాల్ లేఖ

# చిన్న పరిశ్రమల దుస్థితి

### ప్రభుత్వ నిర్లక్ష్య ధోరణి

కలకత్తా, జూలై 22

రూపాయి విలువ తగ్గింపు ఫలితంగానూ, రాష్ట్ర ప్రభుత్వం అవలంబిస్తున్న నిర్లక్ష్య వైఖరి కారణంగానూ, పశ్చిమ బెంగాల్‌లో చిన్న పరిశ్రమలు పూర్తిగా తుడిచి పెట్టుకుపోయే ప్రమాదం ఏర్పడుతున్నది.

ఇంతకుముందే, దుర్భిదార్థాల కొరత వల్ల, విదేశ హారకద్రవ్యం లభ్యం కాక, దిగుమతి చేసికొనే యంత్ర సామగ్రి కరలు పెరిగినందువల్ల, తగిన నిధులేక రాష్ట్రంలోని చిన్న పరిశ్రమలు తీవ్ర సంక్షోభాన్ని ఎదుర్కొంటున్నాయి.

దేశం మొత్తంలో రిజిస్టరైన లక్షు పరిశ్రమలు 40 వేలు ఉంటగా, 6 వేలు యీ రాష్ట్రంలోనే వున్నాయి. ఈ పరిశ్రమలు దాదాపు 7 లక్షల మందికి ఉపాధి కల్పిస్తున్నాయి.

రు 10 నుండి రు 11 కోట్ల పెట్టుబడితో నిర్వహింపబడుతున్న ఈ చిన్న పరిశ్రమల ఉత్పత్తి రాష్ట్రంలోని మొత్తం యంత్ర సామగ్రి ఉత్పత్తిలో 37 శాతంవరకు ఉంటుంది. నాణ్యతలో సైతం విదేశాలనుండి దిగుమతి చేసుకునే యంత్రసామగ్రికి ఈ చిన్న పరిశ్రమలలో ఉత్పత్తి అవుతున్న యంత్రభాగాలు ఏమాత్రం తీసిపోవు. అన్నింటికన్నా అత్యంత కీలకమైన విషయమేమిటంటే ఇప్పటివరకూ మనం దిగుమతి చేసుకుంటున్న యంత్రభాగాలలో అత్యధికం, ఈచిన్నపరిశ్రమలలోఉత్పత్తి చేయబడినవే. అంతేగాక మనదేశ ఎగుమతులకు ఈ పరిశ్రమలు ఎంతో దోహదం చేస్తున్నాయి.

రూపాయి విలువ తగ్గింపు దుష్ఫలితాలు, ఆర్థిక దుస్థితి, రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్య ధోరణికి తోడుగా, ఈ చిన్న పరిశ్రమలు నామ రూపాలులేకుండా పోయేప్రమాదం ఏర్పడుతున్నది.

భారత-చీనా సంఘర్షణల సమయంలో, చిన్న పరిశ్రమలు గణనీయంగా రక్షణ సామగ్రిని ఉత్పత్తి చేసి సఫలం చేయాలని నిర్ణయించబడింది. వేల కోట్ల రూపాయల విలువచేసే ఆర్డర్లను పంజాబు, మహారాష్ట్ర, పంజాబ్ వంటి పెద్ద రాష్ట్రాలు రక్షణ శాఖనుండి సంపాదించగల్గాయి. ఆయా రాష్ట్రాలలోని చిన్న పరిశ్రమలకు ఆ ఆర్డర్లను పంచిపెట్టాయి. అయితే పశ్చిమ బెంగాల్ రాష్ట్ర ప్రభుత్వం మాత్రం ఇలాంటి ఆర్డర్లను తన రాష్ట్రంలోని చిన్న పరిశ్రమలకు సంపాదించిపెట్టడంలో పూర్తిగా విఫలమయింది. ఈ పరిశ్రమలు నేడుగా ఆ ఆర్డర్లను సంపాదించుకోలేక పోయాయి.

పశ్చిమ బెంగాల్‌లోని ఈ చిన్న పరిశ్రమలు, ముఖ్యంగా హౌరా జిల్లాలోని పరిశ్రమలు ముడి పదార్థముల కొరత వల్ల పెక్కు చిక్కులను, నష్ట నష్టాలకు గురి కావలసి వచ్చున్నది. పెక్కు సంస్థలు మూత పడే ప్రమాద పరిస్థితికి చేరుకున్నాయి. రాగి, తుక్కునాగం, గన్‌మెటల్ వంటి ముడి పదార్థాలు లభ్యం కావటంలేదు. ఒక వేళ ఏ కొద్దిపాటి లభించినా, బ్లాకుమార్కెట్టులో అత్యధిక రరలకు కొనవలసి వస్తున్నది. ఆదరలుపెట్టి ముడిపదార్థాలు కొని పరిశ్రమలు నిర్వహించటం జరిగే పనిగా కన్పడటం లేదు.

ఈ పరిశ్రమల అభివృద్ధికి పరో పెద్ద అవరోధం చాలా చాలా పెట్టుబడులు. నాల్గవ ప్రణాళికలో అభివృద్ధిసంస్థకు రు.12కోట్లను మాత్రమే పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం కేటాయించింది. పరిశ్రమల అభివృద్ధికి ఈ మొత్తం ఎటూ చాలకపోగా, ఆ డబ్బైనా చేతికొచ్చేటానికి ప్రభుత్వ యంత్రాంగంలోని జాప్యం అధికార వర్గాలు ఏ మాత్రం వీలు పడనీయటం లేదు. ఫలితంగా చిన్న పరిశ్రమలు ప్రభుత్వం కేటాయించిన నామమాత్రపు ధనాన్ని సైతం ఉపయోగించుకోలేకపోతాయి.

ఈ పరిస్థితివల్ల మార్కెట్టులో పరిశ్రమలు కన్పడకుండాపోవటం తప్ప మరోమార్గం లేనట్లు తోస్తున్నది. ఈ పరిస్థితి రాష్ట్ర పారిశ్రామిక రంగంలో తీవ్రసంక్షోభాన్ని తెచ్చి పెట్టగలదని. ఈ నష్టాన్ని భర్తీచేయటం అసాధ్యమని కొందరు ఆర్థిక వేత్తలు స్పష్టం చేస్తున్నారు.

గత మూడు ప్రణాళికల కాలంలో రాష్ట్ర ఆర్థిక స్థితి గతులు ఏమాత్రం బాగుపడ లేదని, రాష్ట్ర ప్రభుత్వం అదే సమయంలో రాష్ట్ర వాణిజ్య మండలి నేకరించిన వివరాలవల్ల వెల్లడైంది. పైన పేర్కొన్న కాలంలో దేశ పారిశ్రామిక ఉత్పత్తి పెరుగుదల 3.6 శాతం కాగా, పశ్చిమ బెంగాల్ పారిశ్రామిక ఉత్పత్తి పెరుగుదల 2.6 శాతం మాత్రమే ఉన్నది. మహారాష్ట్రలో ఈ పెరుగుదల 5.7 శాతం వరకు ఉన్నది. ప్రతిసంవత్సరం వ్యవసాయ రంగంలో దేశ ఉత్పత్తి 3.1 శాతం కాగా, పశ్చిమ బెంగాల్‌లో పెరుగుదల 0.3 శాతం మాత్రమే.

ఒకవైపు పారిశ్రామిక అభివృద్ధికి అన్ని రాష్ట్రాలకన్నా ముందున్న పశ్చిమబెంగాల్ నేడు పురోగమించే రాష్ట్రాలకన్నాకూడా ఈ విషయంలో వెనుకబడి పోయింది.

అన్నింటికన్నా, విచారకరమైన విషయమేమిటంటే, ఈ వెనుకబడిన తనాన్నిగాని, పరిశ్రమలు ఎదుర్కొంటున్న తీవ్ర సంక్షోభాన్నిగాని రాష్ట్ర ప్రభుత్వం గమనించినట్లే లేకపోవటం.

## న్యూఢిల్లీ లేఖ

### స్వయంపోషకత్వానికి సమాధి

# మనశాస్త్రజ్ఞుల శక్తిసామర్థ్యాలపై విశ్వాసంలేని పాలకులు

యుద్ధరంగంలోనేకాదు, పరిశ్రమరంగంలో గానీండి విజ్ఞాన శాస్త్ర ప్రాధాన్యత పెరిగిందనే విషయం అందరూ అంగీకరిస్తారు. గత రెండు సంవత్సరాలలో శాస్త్రజ్ఞులు చేసిన పరిశోధనలు, వారు సాధించిన విజయాలు, నిజానికి వారిని యుద్ధరంగంలో అయితే అత్యుత్తమ స్థాయికి చెందిన నిపుణులను చేశాయి. ఇకపుంజు యుద్ధవిజయాలూ సైన్యాధిపతుల మీదకన్నా, పటిష్టవంత సయిన, అత్యంత శక్తియుతమైన యుద్ధ సామగ్రిని కనుగొన్న శాస్త్రజ్ఞులపై ఆధారపడివుంటాయి.

ఇటీవల భారత - పాక్ యుద్ధ కాలంలో విదేశాల నుండి దిగుమతి చేసుకొన్న అత్యుత్తమ స్థాయికి చెందిన యంత్రాలని చెప్పబడేవి కొన్ని పని చేయటం మానివేశాయి. వాటి స్థానంలో కొత్తవాటిని దిగుమతి చేసుకొనేందుకు వ్యవధి లేదు. అవకాశం లేదు. ఆ క్లిష్ట సమయంలో మన జాతీయ పరిశోధన సంస్థలో పనిచేసే ఒక శాస్త్రజ్ఞుడు రెండు రోజుల్లో ఆ యంత్రంలో కొన్ని భాగాలను తీసివేసి, దేశీయ యంత్రభాగాలను కొన్నింటిని ఉపయోగించి ఆ యంత్రాలను పనిచేయించగలిగారు.

అంతేకాదు, అదే భారత-పాక్ సంఘర్షణ కాలంలో మరో సంఘటన జరిగింది. విదేశాలనుండి దిగుమతి చేసుకొన్న మరో యంత్రం పనిచేయలేదు. కారణమేమంటే ఉష్ణదేశాల వాతావరణం దానికిసరిపడలేదు. యంత్రభాగాలను వల్లబరచే ఏర్పాట్లు, ఆ యంత్రానికి చేస్తేనేగాని అది పనిచేయలేదు. ఆపరిస్థితిని శాస్త్రజ్ఞులు చేయగలిగారు.

ఈవిధంగా రక్షణోత్పత్తిలో అనేకాలలో మన శాస్త్రజ్ఞులు ప్రశంసనీయమైన మన కార్యాలు చేశారు. అయితే వాటన్నింటినీ దేశ భద్రతా దృష్ట్యా చెప్పనీలు లేకపోతున్నది.

ఏదైనప్పటికీ చైనా దురాక్రమణ తర్వాత భారత - పాక్ సంఘర్షణల తర్వాత దిగుమతులకు ప్రత్యామ్నాయ దేశీయ పోహలను, పదార్థాలను కనుగొని, వాటితో స్వయంగా దేశంలో పనియంత్రాలను నిర్మించాలనే దృక్పథం ఏర్పడింది. అయితే దురదృష్టవశాత్తు ఆ అత్యవసర పరిస్థితి గడిచిన వెంటనే తిరిగి విదేశాల నుండి పారిశ్రామిక యంత్రాలను దిగుమతి చేసుకోవటం విదేశాలతో కలసి ఉమ్మడిగా పరిశ్రమలను నెలకొల్పుకోవాలనే ఆతురత, లైసెన్సుల కోసం ప్రాకులాట యధావిధిగా కొనసాగుతున్నాయి.

జాతీయ ప్రమాణాలను పరిశోధన కార్యక్రమాలకుగాను లక్ష రూపాయలు మాత్రమే కేటాయించటంద్వారా శాస్త్రీయ, సాంకేతిక రంగాలలోస్వయంపోషకత్వ సాధనవల్ల మన ప్రభుత్వం చెందుతే ఆసక్తిని కన్పడుతున్నదో శోచనీయమైనది. ఈ మొత్తం: ప్రభ్యాతి వహించిన, బెల్, సిఎస్, ఐ.సి, ఐ, మొదలైన ప్రైవేట్‌పారిశ్రామిక సంస్థలలోని పరిశోధన విభాగాలలో ఖర్చుపెట్టే మొత్తంలో సగంపాటియైనా లేదు.

విదేశీ దురాక్రమణ పరిణామంగా చేసిన ప్రత్యామ్నాయ పోహలవాడక అవసరాన్ని మనం కొంతైనా గుర్తించి గత్యంతరం లేకపోతే ఇంకా ఎక్కువ కావలసి వుంటుందా అనేదీ మీ కన్పడటం లేదు. ఎంతసేపటికీ మన ప్రభుత్వం ప్రాజెక్టేతర సహాయంక్రింద అధికంగా పనాలు సంపాదించటమేనా? దిగుమతి లైసెన్సులలో చేసికి ప్రాధాన్యత ఇవ్వాలి అనే ఆలోచనలో బుద్ధి పాడుచేసుకుంటున్నది. దిగుమతులను ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసుకోవటం, స్వయంపోషకం అనేవి ప్రభుత్వ ఆలోచనలకు దూరమయ్యాయి. 'స్వయంపోషకత్వం గురించి దాగా ఆలోచించి రూపొందించిన విధాన మేదైనా ఉన్నదా? అని మనదేశ ప్రఖ్యాత శాస్త్రజ్ఞులు ప్రశ్నిస్తున్నారు. దేశంలో 50 వేలమంది శాస్త్రజ్ఞులు ఉన్నారు. వీరి పరిశోధనల సహాయంతో దేశంలో ప్రత్యామ్నాయమార్గాలను కనుగొనేందుకు ఎట్టి ప్రయత్నమూ జరగటంలేదు.

అన్నిటికన్నా విచారకరమైన విషయమేమిటంటే, మన శాస్త్రజ్ఞులు కష్టపడి చేసిన పరిశోధనలకు, సాధించిన విజయాలకు సరియైన ఆదరణ లభించకపోవటం. జాతీయ యాంత్రిక శాస్త్ర విభాగాలలో పనిచేసిన కీ॥శే॥ కె. యస్. కృష్ణన్ దేశీయ పోహలతో అనేక యంత్రాలను నిర్మించేందుకు పథకాలను రూపొందించారు. నమూనాలను తయారుచేశారు. పరిశీలించేందుకు మన పాలకులు, మన పారిశ్రామిక వేత్తలకు. మన శాస్త్రజ్ఞుల శక్తి సామర్థ్యాలపై విశ్వాసముంటే గదా!

ఉదాహరణకు సి. యస్. ఐ. ఆర్. సంస్థ ప్రపంచంలో తయారౌతున్న పెలివిజన్ నెట్లను ఏరకంగానూ తీసిపోని పెలివిజన్ నెట్లను రేడియో పోహలతో నిర్మించింది. పారిశ్రామ్య మానవుని అందుబాటులోవుండే ధరకు ఈ నెట్లను అధిక సంఖ్యలో ఉత్పత్తి చేయవచ్చునని మరా ఈ సంస్థ నిరూపించింది. అయితే ఢిల్లీలోని సచివాలయాధికారులు, ఈ నెట్లను విదేశీయ వ్యాపార సంస్థతో కలిసి ఉమ్మడిగా తయారుచేయవలసిందని ఒక సలహా యిచ్చారు.

అభివృద్ధి చెందిన విదేశాలలో చదువుకున్న విద్యార్థులు, విద్యార్థినులు, ఎక్కడ జరిగే, ఆశ్చర్య కూర్చొని, పెద్ద కష్టంలేకుండా ఈ నెట్లను తయారు చేసుకుంటున్నారు. ఈపరిస్థితుల్లో మనం గనుక ఉమ్మడిగా ఈ టెలివిజన్ నెట్ల నిర్మాణానికి కృషి సల్పువారుని ప్రతిపాదనచేస్తే వారు మన మొహంమీదే నవ్వేస్తారు అని ఒక ప్రఖ్యాత భారత శాస్త్రజ్ఞుడు అన్నారు.

టెలిఫోను సామగ్రి ఉత్పత్తికి సంబంధించిన విషయంలో కూడా ఇదే జరిగింది. మన దేశంలో రొటరీ పోహలతో, టెలిఫోనులకు ఉపయోగపడే సామగ్రిని తక్కువ ఖర్చుతో ఉత్పత్తి చేయవచ్చునని మన శాస్త్రజ్ఞులు పరిశోధనలుచేసి చెప్పారే, బెంగుళూరులోని మన టెలిఫోన్ పరిశ్రమ సంస్థ, పదేళ్ళ సహాయంతో ఉమ్మడిగా ఈ పరిశ్రమను నిర్వహించాలనే అభిప్రాయాన్ని వ్యక్తంచేసింది.

ఇంకొక చక్కని ఉదాహరణ, ట్రాన్సిమిటర్లను. గ్రామీణ ప్రాంతాల్లో రైతులకు సమాచారాన్నివ్వటానికి పోహచేసే బ్రాడ్‌కాస్టింగ్ రిసీవర్లను తక్కువ ఖర్చుతో నిర్మించేందుకు ఒక పథకం తయారుచేయబడింది. ఆధునిక సాంకేతిక విజ్ఞానాన్ని వ్యవసాయ రంగానికి ఉపయోగించేందుకు, అధికోత్పత్తి సాధించేందుకుఇది ఎంతో అవసరం. ఇలాంటి లక్ష రిసీవింగ్ సెట్లను తయారుచేసేందుకు జాతీయ యాంత్రిక శాస్త్ర ప్రయోగ విభాగం ఒక పథకాన్ని రూపొందించింది. ఈ పథకం ఒక మంత్రిత్వశాఖ నుండి మరో మంత్రిత్వశాఖకు పరిశీలన కంటూ పోతూనేవుంది. ఫలితం శూన్యం.

మన ప్రభుత్వం సాంకేతిక విజ్ఞానం కొరకు విదేశాలపై ఎక్కువగా ఆధారపడుతున్నది. దేశంలోని సాంకేతిక నిపుణుల సామర్థ్యాన్ని మాత్రం వినియోగించటం లేదు. సాంకేతిక విజ్ఞాన దాస్యం, రాజకీయ దాస్యం కన్నా మహా ప్రమాదకరం అనే యోచన మన పాలకులకు ఏ మాత్రం లేకపోవటం విచారకరం.

## అస్సాం కొండప్రాంతాల భవితవ్యంపై కేంద్ర మంత్రివర్గ చర్యలు

న్యూఢిల్లీ, జూలై 21

అస్సాంలోని కొండ ప్రాంతాల భవిష్యత్తుపై నేడిక్కడ కేంద్ర మంత్రివర్గ కమిటీ ...దీర్ఘమైన చర్చలు జరిగినంది. చర్చలు అసంపూర్ణంగానే ముగిసిపోయాయి.

కేంద్ర హోం మంత్రి శ్రీ నందా ఈ సమావేశానికి అధ్యక్షత వహించారు.

ఢిల్లీలోవున్న అస్సాం ముఖ్యమంత్రి శ్రీ బి. పి. చాలిహా ఆహ్వానంపై ఈ సమావేశానికి హాజరయ్యారు. అస్సాంలోని కొండ ప్రాంతాలకు ప్రత్యేక పరిపాలనా యంత్రాంగాన్ని ఏర్పాటు చేయాలనే కొండ ప్రాంతాల నాయకుల కోరికపైనా, పటాన్కుల్ కమిటీ సిఫార్సులపైనా తన అభిప్రాయాలను, రాష్ట్ర ప్రభుత్వ అభిప్రాయాలను శ్రీ బి. పి. చాలిహా సమావేశంలో వివరించినట్లు తెలుస్తున్నది.

కేంద్ర మంత్రివర్గ కమిటీ సమావేశం రెండుగంటలపాటుజరిగింది. కొండప్రాంతాల నాయకులతో ఏ రోజులో సమావేశాలు జరపాలనే అంశంపై ఎట్టి నిర్ణయం తీసుకోకుండానే సమావేశం ముగిసినట్లు తెలుస్తున్నది.

## రేడియోద్వారా ఎన్నికల ప్రచారం

### 7 పార్టీలకు ఆహ్వానాలు

న్

# పొగాకు రైతుల సహకార సంఘం

## రైతు సమస్యల పరిష్కారాని కవసరమని నూజివీడు తాలూకా రైతుల మహాసభ తీర్మానం

నూజివీడు, జూలై, 17

నూజివీడులో పొగాకు రైతుల సహకార సంఘాన్ని ఏర్పాటు చేసి, ఎరువుల సరఫరా, పొగాకు అమ్మకం, గోదాము సౌకర్యం పరపతి కల్పనవంటి సమస్యలను ఈ సంఘం ద్వారా పరిష్కరించ జూనుకోవాలని ప్రభుత్వాన్ని కోరుతూ కృష్ణాజిల్లా నూజివీడు తాలూకా పొగాకు రైతు మహాసభ తీర్మానించింది.

నూజివీడు తాలూకా పొగాకు రైతులు తాను అర్థం చేసుకొన్నానని అందులో మహాసభ మొన్న నూజివీడులో రాష్ట్ర సమ్మేళనాన్ని మంత్రి శ్రీ యం. ఆర్. అప్పారావుగారి అధ్యక్షతను జరిగినది. కేంద్ర యింకిగేషన్, విద్యుచ్ఛక్తిశాఖ సహాయమంత్రి డాక్టరు కె. యల్. రావు. కేంద్ర పొగాకు అభివృద్ధి వ్యాపార రిసర్చ్ అధికారి శ్రీ ఏ.పి.సింగ్‌గారు యీ సభలో పాల్గొన్నారు. 500 మంది రైతులు సరవు హాజరైనారు.

లొయిత తాలూకా పొగాకు రైతు సంఘ కన్వీనరు శ్రీ తలపాని జగన్నాథరావుగారు మహాసభ ఉద్దేశాన్ని వివరిస్తూ, నూజివీడు తాలూకాలో పొగాకు ప్రధానమైన వాణిజ్య పంట అనీ, 4 వేల ఎకరాలలో, సుమారు 1½ వేల్ల పుట్ల పొగాకు 40 గ్రామాల్లో పండించబడుతుందని తెలిపారు. పంటకు అవసరమైన అమోనియా సల్ఫేటు ఎరువులు సరఫరా చేయనందున రైతులు ఆర్థికంగా నష్టపడుచున్నారనీ రాష్ట్ర ప్రభుత్వం, హార్టికల్చర్ పంట కాదని అమోనియా కోటా యివ్వ నిరాకరిస్తున్నారనీ, తాలూకానుండి 50 లక్షల రూపాయల ఎగ్జైజు పన్ను వసూలు చేసుకొంటున్న కేంద్ర ప్రభుత్వం ఎకరాకు 4 బస్తాలు చొప్పున అమోనియా కోటా పొగాకు పంటకు కేటాయించాలి. నూజివీడు తాలూకాలో వివిధ రకాల పొగాకు ఉత్పత్తి అగుచున్నది. ఇందులో సిగరెట్టు, చుట్ట, నస్యం, నోట్లోకి వాడే రకాల పొగాకు వున్నది. వీటికి ఏ ప్రాంతంలో ఏమిధర వుందో తెలుసుకొని తమవస్తువుకు అమ్ముకొనేఅవకాశం సామాన్య రైతులకు లేదు. పొగాకు గ్రేడ్‌సుబట్టి ధరను నిర్ణయించే శాస్త్రీయ పద్ధతినేమీ ప్రభుత్వం కల్పించనందున ప్రయివేటు వ్యాపారులు వయాదాక్షిణ్యాలమీద ధర నిర్ణయింప బడుతోంది. పెట్టుబడి ఖర్చులు విపరీతంగా పెరిగినందున రైతులకు సరపతిలేక అధికవడ్డీలకు గురి అగుచున్నారు. అందువల్ల యీ క్రింది సూచనలు అమలు జరప వలసిందిగా ఈ మహాసభ ప్రభుత్వాన్ని కోరుతున్నది.

1. నూజివీడులో పొగాకు రైతుల సహకార సంఘాన్ని ఏర్పాటుచేసి ఎరువుల సరఫరా, పొగాకుఅమ్మకం, గోదాముసౌకర్యం సరపతి కల్పన మొదలైనవన్నీ యీసంఘం ద్వారా సాగించాలి.

2. వర్జీనీయాతోటాటు నాటుపొగాకుహక్కు యితరదేశాల ఎగుమతికి వున్న అవకాశాలను పరిశీలించాలి.

3. తెగుళ్ళ నివారణకు వ్యవసాయశాఖ ద్వారా పరిశోధన కేంద్రం నెలకొల్పాలి.

4. ఎగ్జైజు పన్ను విధించుటకు పొగాకు గ్రేడ్‌సుబట్టి నిర్ణయించాలి. గుల్ల, పీలక పొగాకును చుంటిపొగాకులో సగం మాత్రమే పన్ను వుండాలి.

రైతు స్వంత అవసరాలకు 100 కిలోల పొగాకు డ్యూటీ నుండి మినహాయించాలి.

6. పొగాకు డ్యూటీపై నెస్సు విధించి, ఆ డబ్బు పంచాయితీ సమితుల ద్వారా రోడ్ల అభివృద్ధికి కేటాయించాలి."

25 మంది సభ్యులతో తాలూకా పొగాకు రైతు సంఘం ఏర్పాటు చేయబడినది. (వి. వి.)

## పాలకొల్లు హోటల్ కార్మికుల సత్యాగ్రహ సంకల్పం

### జీతం పెంచాలని యజమానులకు విజ్ఞప్తి

పాలకొల్లు, జూలై 20

తమ న్యాయమైన కోర్కెలను 1966 ఆగస్టు 15 లోగా అమలుపరచని యెడల సత్యాగ్రహం చేసి పనివారు తమ హక్కులను సాధించుకొనగలరని తెలియజేస్తూ పశ్చిమ గోదావరిజిల్లా పాలకొల్లు హోటల్ యజమానులకు వర్కర్సుయూనియన్ కార్యదర్శి శ్రీ వన్నెల వెంకట్రావు ఇటీవల ఒక లేఖ వ్రాశారు.

పాలకొల్లులోని కాఫీహోటళ్ళు భోజన హోటళ్ళ కార్మికులు యజమానుల ద్వారా అనేక అన్యాయాలకు అక్రమాలకు గురియగుచున్నారు. హోటలులో పనిచేస్తున్న వారలలో అనేకమంది పీట్లు లేదుగ రిజిష్టరులో చూపుటలేదు. అందుచే చట్టరీత్యా పొందు హక్కులనుండి వర్కర్సు జలవంతముగా దూరము చేయబడుతున్నారు. (2) నిర్ణయించబడిన పనిగంటలను వయలికి చేయించుకొన్నప్పటికి అదనపుజీతము లిచ్చుట లేదు. (3) జీతం మినహాయించబడి భోజన వసతి సౌకర్యములు ఏర్పాటు చేయవలసిన హోటల్సులో యిస్తున్న భోజనం జంటుపులకు పెట్టు జేతకంటే కనిష్ఠముగా యుంటున్నది. వసతి సౌకర్యములు అసలు లేవు. (4) వర్కర్సు సంఖ్యలో సున్నపుగు ప్రొమోషనులు పదోన్నతులు ఏర్పాటు చేయటలేదు.

ఇవిగాక రోజురోజుకు జీవితావసర వస్తువుల ధరలు విపరీతంగా పెరిగిపోతున్నందున అన్ని కాఫీ హోటల్సులోనూ, టిఫిన్ ధరలు పెంచాలి. కాని పనివారకు జీతాలు హెచ్చింపలేదు. కనీస వేతన చట్టం ప్రకారం యివ్వాల్సిన జీతాలమీరకుండా యివ్వటం లేదు. ధరలు పెరిగిన దృష్ట్యా హోటళ్ళలో పనిచేయు పనివారి జీతాలు యాభై శాతం పెంచాలని పాలకొల్లు హోటలు యజమానులకు ఆ లేఖలో విజ్ఞప్తి చేయబడింది. అంతే గాక ప్రొమోషనులు పదోన్నతి సక్రమముగా నిర్వహించవలసిన కోరుతూ, సత్యాగ్రహ సంకల్పం ప్రకటించినట్లు తెలియజేశారు.

## నాగుబాములకు నిలయమైనఅనకాపల్లి మున్సిపల్ హైస్కూలు

అనకాపల్లి, జూలై 20

విశాఖజిల్లా అనకాపల్లి మున్సిపల్ గవరపాలెం హైస్కూలు విద్యార్థులు చాలా కష్టాలావస్థలో యున్నది. ఇప్పుడు 800 మంది విద్యార్థులు చదువుకున్నారు.

ఇప్పటి మంచి భవనము నిర్మించమని విద్యార్థులు చాలాకాలం నుండి ఆందోళన చేస్తున్నారు. ఈ బిల్డింగులో నాగుపాములు నీరవిహారం చేస్తున్నాయి. విద్యార్థులు ఏ నిమిషములో మరణిస్తుందో తెలియదు. ఉపాధ్యాయులు, విద్యార్థులు అరచేత ప్రాణము లుంచుకొని రాండేపము చేస్తున్నారు. శ్రీ డి. సంజీవయ్య మంత్రిగా యున్నప్పుడు శ్రీ సంజీవరెడ్డిగారు ముఖ్య మంత్రిగా యున్నప్పుడు విశాఖజిల్లా కలెక్టరు చూచుటకు వచ్చినప్పుడు పైతం నాగుపాములు వారికి స్వాగత మిచ్చినవంటే ఈ స్కూలు పరిస్థితి ఎంత అధ్వాన్నంగా యుంటున్నదో స్పష్టం.

ఇటీవల ఒకపాము ఈ హైస్కూలులో చనిపోయినది. ఈ విషయములో అనకాపల్లి మున్సిపల్ గవరపాలెం హైస్కూలు పాతవిద్యార్థి సంఘం పనిచేసింది, శ్రద్ధతీసుకొని కొన్ని విషయములు సేకరించి ప్రభుత్వమునకు తెలియజేశారు.

## నిజాం చక్కెరఫ్యాక్టరీ ఉద్యోగుల సభ

నిజామాబాద్, జూలై 21

నిజాం చక్కెరఫ్యాక్టరీ ఎంప్లాయీస్ యూనియన్ వార్షికసభ జూలై 15 న నిజామాబాద్‌లో జరిగింది. యూనియన్ ఉపాధ్యక్షుడు శ్రీ మంజీత్‌సింగ్ అధ్యక్షత వహించారు. యజమానులు, కార్మికులకు మధ్య సామరస్యం నెలకొనాలని ఆయన చెప్పారు.

తర్వాత కార్యదర్శి జనూ ఖర్చులు, వార్షిక నివేదిక చదివి వినిపించారు.

నూతన కార్యవర్గానికి అధ్యక్షులు శ్రీ జి. సంజీవరెడ్డి, ఉపాధ్యక్షులు శ్రీ మాన్‌జీత్ సింగ్, శ్రీ బి.డి. రాజన్న, ప్రధానకార్యదర్శి శ్రీ టి. జి. కె. మూర్తి ఎన్నికయ్యారు.

## అమెరికన్-ఇండో ఫౌండేషన్ రద్దుకు ఆందోళన

### బహిరంగ సభలకు కృష్ణాజిల్లా యువజనసంఘం పిలుపు

విజయవాడ, జూలై 17

భారతదేశ ఆర్థిక స్వతంత్ర ప్రతిపత్తిని దెబ్బతీసేందుకు అమెరికా సామ్రాజ్యవాదులు, ప్రపంచవ్యాప్తంగా కలిసివచ్చిన ఒక తిత్తి పలితమే రూపాయి మారకపు విలువ తగ్గింపనీ, ఈ హఠాత్కరణను గర్హిస్తూ, అదేవిధంగా అమెరికన్ - ఇండో ఫౌండేషన్ పథకానికి స్వస్తి చెప్పాలని డిమాండు చేస్తూ జిల్లాలో 25 బహిరంగసభలు జరపాలని కృష్ణాజిల్లా యువజన సంఘ కార్యవర్గ సమావేశం తీర్మానించింది.

ఉత్తర వియత్నాంపై అమెరికా తీవ్రతరం చేసిన పాశవిక దాడులుదాడులను కార్యవర్గం ఖండించింది. వియత్నాంపై అమెరికా దాడులను నిలుపుదల చేయాలని మాత్రమే కాక దక్షిణ వియత్నాం నుండి అమెరికా సేనలు వైదొలగాలని, భారత ప్రభుత్వం డిమాండ్ చేయాలని కార్యవర్గం తీర్మానించింది. దక్షిణ వియత్నాంలో అమెరికా కీలుబొమ్మ ప్రభుత్వానికి ఇస్తోన్న ప్రత్యక్షులు భారతదేశం నుండి సప్లయి కావటం పనికిరాకుండా అవతలికి అవతలికి అని వెంటనే వాటిని నిలుపుదల చేయాలని కార్యవర్గం డిమాండ్ చేసింది.

జిల్లా కార్యవర్గ సమావేశం శ్రీ తమ్మనంటి నాగేశ్వరరావు అధ్యక్షతన మొన్న జూలై 17 న ఇక్కడ జరిగింది.

జిల్లాలో వచ్చే నెలలో మూడు తాలూకా మహాసభలు జరపాలని, సభ్యత్వం విస్తృతంగా చేర్పించాలని జిల్లా కార్యవర్గం నిర్ణయించింది.

కార్యవర్గానికి నూతనంగా ఈ క్రింది వారిని కో అప్షన్ చేసుకొన్నారు.

శ్రీయుతులు చెన్నకేశవరావు, రాజారావు ఎస్. రామారావు, గోపిదేవరాజులు, జులసరపన కోటేశ్వరరావు కె. రామనాథం, గుడివాడ తాలూకా నుండి ఒకరు.

మెట్ట ప్రాంతాలలో పరిస్థితి కనుక ఏర్పడినందున ప్రభుత్వమే గడ్డిపట్టులు చేసేందుకు

## అమలాపురం ముమ్మిడివరాల మధ్య సిటీబస్సులు

### ముమ్మిడివరం యువజనసంఘ సూచన

ముమ్మిడివరం, జూలై 20

తూర్పు గోదావరి జిల్లాలో తాలూకా ముఖ్య పట్టణము, ముఖ్య వ్యాపార కేంద్రమగు అమలాపురానికి ముమ్మిడివరం ప్రజలకు నిత్య సంబంధాలున్నవి. నిత్యం అనేకమంది అమలాపురం వెళ్ళిరావడ జరుగుతున్నవి. సరిపోవునంతటి ప్రయాణ సౌకర్యములు లేకపోవుటచే ప్రజలు చాలా బాధలకు లోనౌతున్నారు. అందువల్ల ప్రజల అవసరాలను తీర్చగలిగినంత బస్సు సౌకర్యాలను కలుగజేయాలనీ, నిటీ సర్వీసు నడుపుటకు గాను ఏర్పాటు నేయుచు వలసిందిగా ప్రభుత్వాన్ని కోరుతూ, ముమ్మిడివరం యువజనసంఘం వారు ఒక తీర్మానాన్ని చేశారు.

ముమ్మిడివరం పట్టణ యువజన సంఘం శ్రీ సూర్యనారాయణమూర్తి అధ్యక్షతను సమావేశమయింది. కార్యదర్శి సి.లేళ్ళి సత్యనారాయణమూర్తి నివేదికనిచ్చినతర్వాత, ఆగస్టు కార్యక్రమాలకు రాష్ట్ర సంఘాధ్యక్షులు శ్రీ ఐ. సుబ్బారెడ్డిగారిని ఆహ్వానించాలని నిర్ణయించారు.

సమీప స్థానంచినవి లంగాయతు సంఘ కార్యకలాపాలలో ఉత్సాహంగా పాల్గొంటూ సంఘ పురోభివృద్ధికి పాటుబడిన మంగా సత్యాతేయ బాలకృష్ణ బాలా మరణానికి గాఢ సంతాపం తెలియజేశారు.

సత్వర వర్షాలు తీసుకోవాలని కార్యవర్గం సరో తీర్మానంలో కోరినది.

సమావేశ ప్రారంభంలో బహుముఖ ప్రజ్ఞాశాలి దరిత్రకారుడు డి. డి. కోశాంబి, సుప్రసిద్ధకవి తిలక్‌గార్ల మృతికి గాఢసంతాపాన్ని కార్యవర్గం తెలిపింది

భారత - పాలేషియాలు ఉభయ దేశాల మధ్య సాంస్కృతిక ఒప్పందానికి సూత్రప్రాయంగా అంగీకరించాయి.

# నాగార్జునసాగర్‌లో సెంట్రల్ వర్క్‌షాప్

### స్థిరపరుస్తూ పనివారిని, ఖాయం చెయ్యాలని సెంట్రల్ వర్క్‌షాప్ కార్మిక మహాసభ తీర్మానం

విజయపురి, జూలై 20

నాగార్జునసాగర్‌లో సుమారు 10 సంవత్సరాలుగా పని చేస్తున్న కార్మికులను రిట్రెంచి చేయరాదనీ, యిప్పుడు యిక్కడ వున్న సెంట్రల్ వర్క్‌షాపును యిక్కడే స్థిరపరచి కార్మికులను పెర్మనెంటు చెయ్యకోరుతూ జూలై 15 న జరిగిన నాగార్జునసాగర్ సెంట్రల్ వర్క్‌షాపు కార్మిక సంఘ మహాసభ తీర్మానించింది.

మహాసభకు శ్రీ జి. అప్పలనాయుడు అధ్యక్షత వహించారు.

యూనియన్ ప్రధాన కార్యదర్శి శ్రీ పి. మనోహరాచార్యులు గతంలో జరిగిన యూనియన్ కృషిని వివరిస్తూ యూనియన్ వార్షిక నివేదికను సమర్పించారు.

ప్రధాన కార్యదర్శి సమర్పించిన వార్షిక నివేదికపై చర్చలో శ్రీ యస్. శ్రీనివాసరావు, శ్రీ మహమ్మద్ ఖాసిం, శ్రీ బి. జోసఫ్, శ్రీ యం. రాధాకృష్ణయ్య, శ్రీ జి అప్పలనాయుడు తదితరులు పాల్గొన్నారు. చర్చ అనంతరం వార్షిక నివేదిక ఏకగ్రీవంగా అంగీకరించబడింది.

ఈ క్రింది వారితో నూతన కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నుకొనబడింది.

శ్రీ పోళ్ళభట్లసత్యనారాయణ (అధ్యక్షులు)
శ్రీ యం లక్ష్మణరావు (ఉపాధ్యక్షులు)
శ్రీ జి. అప్పలనాయుడు "
శ్రీ పి.పి.మనోహరాచార్యులు (ప్రధానకార్యదర్శి)
శ్రీ యస్. శ్రీనివాసరావు (కార్యదర్శి)
శ్రీ మహమ్మద్ ఖాసిం
శ్రీ యం. రాధాకృష్ణయ్య (కోశాధికారి)

వీరుగాక 15 మంది కార్యవర్గ సభ్యులుగా ఎన్నుకోబడ్డారు. తర్వాత యీ దిగువ తీర్మానాలు ఏకగ్రీవంగా అంగీకరించబడ్డాయి.

### తీర్మానాలు

నాగార్జునసాగర్ ప్రాజెక్టు నిర్మాణంలో ఒక దశాబ్దం పైగా పనిచేసిన కార్మికులను రిట్రెంచ్ చెయ్యటం దారుణం. అందుచేత ఇప్పుడున్న ఉద్యోగులందర్నీ ఇతర ప్రాజెక్టులకో, మరే పనులలో బదిలీ చేయాలి.

ఇప్పుడున్న సెంట్రల్ వర్క్‌షాపు కార్మికులందరిని రెగ్యులరైజ్ చేయాలి. సెంట్రల్ వర్క్‌షాపును యిక్కడనే స్థిరపరచి కార్మికులను యీ వర్క్‌షాపులోనే పర్మనెంటు చేయాలి. ఈ వర్క్‌షాపు పనికి మించిన సంఖ్యలో కార్మికులున్నప్పుడు, అదనపు కార్మికులను ఇతర వర్క్‌షాపులకు బదిలీ చేయాలి.

### ఆహార సమస్య

నాగార్జునసాగర్ ఆనకట్ట నిర్మాణంలో పనిచేస్తున్న కార్మికులు సుమారు 50 వేలకు పైగా ఉన్నారు. విజయపురి సుమారు 75 వేల జనాభాగల ప్రదేశం. ఇట్టి ప్రదేశంలో ఆహార సమస్య తీవ్రమవుతుందేమోనని ప్రభుత్వం చేయవలసిన చర్యలు తీసుకొనగలదని విచారకరం.

పగలంతా కండలు కరగించిన కార్మికులు కేవలం నిద్యుంగింజల కోసం, దూరాలు వచ్చి పడిగాపులు పడవలసి వస్తూవుంది. ఈ తిండిగింజలకోసం, ఒక రోజు లేక రెండురోజులో పనికిగూడా పోలేక నష్టపడవలసిన పరిస్థితులు వున్నాయి.

ప్రతి కార్మిక కేంద్రంలోనూ చౌకడిపోలు ఏర్పాటు చేస్తామని ప్రభుత్వం వాగ్దానంచేసి సంవత్సరాలు గడచిపోతున్నాయి. కాని యింతవరకు, అలాంటి ప్రయత్నం ఏదీ ఈ ప్రాజెక్టు కేంద్రంలో జరుగలేదు. ప్రభుత్వం నిర్లక్ష్య ధోరణితో వ్యవహరిస్తున్నది.

ప్రభుత్వం యిప్పటికైనా ప్రతి లేబర్ క్యాంపులోను చౌకడిపోలను ఏర్పాటు చేయాలి.

సెంట్రల్ వర్క్‌షాపులో పనిచేస్తున్న సుమారు 800 మందుండాలను సెంట్రల్ వర్క్‌షాపు ఏరియాలోనే ఒక చౌకడిపో ఏర్పాటు చేసి దానిని డిపార్టుమెంటే నిర్వహించాలి.

అసలే పెరిగిపోతున్న జీవితావసర వస్తువుల ధరలు, రూపాయి విలువ తగ్గింపు తర్వాత 40% పైగా ధరలు పెరిగిపోయాయి. దీని పరిణామం కార్మిక కుటుంబాలు మరింత ఆర్థిక సమస్యలు పరిస్థితులలో జీవించవలసి వస్తూవుంది.

సామ్రాజ్యవాదుల ఒత్తిడికి దేశీయ అభివృద్ధి నిరోధకుల ఒత్తిడికి లొంగిపోయి రూపాయివిలువ తగ్గించుటకు పూనుకున్న ప్రభుత్వ చర్యను ఖండిస్తున్నాం. ఆహార ధాన్యాల వ్యాపారాన్ని ప్రభుత్వమే నిర్వహించాలని డిమాండుచేస్తున్నాం. ప్రస్తుతం పెరిగిన ధరల దృష్ట్యా కార్మికుల జీతాలు 40 శాతం పెంచాలని కోరుతున్నాం.

ప్రభుత్వం ఆనకట్ట రెండో దశకూడా, ఎలాంటి ఆలస్యం లేకుండా వెంటనే పూర్తి చేయాలని డిమాండు చేస్తున్నాం. వర్కర్ హౌస్ నిర్మాణాన్ని కూడా ప్రారంభించాలి.

దేశ వ్యాపితంగా అన్ని రాష్ట్రాలలోను నిర్మింపబడుచున్న పెద్ద ప్రాజెక్టులన్నింటిని కేంద్ర ప్రభుత్వమే నిర్వహించి వాటి ఆర్థిక భారాలన్నీ భరించింది. ఇరిగేషన్, జలవిద్యుత్ ప్రాజెక్టులు మాత్రమే గాకుండా, పారిశ్రామిక ప్రాజెక్టులెన్నిటినో నిర్వహించింది. కాని ఆంధ్రప్రదేశ్‌లో తలపెట్టిన నాగార్జునసాగర్ ప్రాజెక్టు భారాన్ని భరించడానికి కేంద్ర ప్రభుత్వము విముఖత చూపించడం సరికాదు.

నాగార్జున సాగర్ ప్రాజెక్టు, శ్రీశైలం ప్రాజెక్టు, పోచంపాడు ప్రాజెక్టులను కేంద్ర ప్రభుత్వమే నిర్వహించి, ఈ ప్రాజెక్టుల భారాన్ని కేంద్రమే భరించేలా ఆంధ్రప్రజలు పోరాటాన్ని సాగించాలసిరోచున్నాము.

నాగార్జున సాగర్ ప్రాజెక్టు, సెంట్రల్ వర్క్‌షాప్సు వర్కర్స్ యూనియన్ ఆఫీసు నిర్మాణానికి సహాయార్థం డ్రామా ప్రదర్శన ఏర్పాటు చేయాలని తీర్మానించారు.

మావర్గ నిమంటుస్టాక్టరీ కార్మికుల పోరాట సమ్మె పోరాటాన్ని హృదయ పూర్వకంగా ఈ మహాసభలపస్తోంది.

అమెరికా సామ్రాజ్యవాదులను ఓడించి ఆసియా గడ్డమీదనుండి వెన్నంటి తరిమివేసే వరకు ప్రపంచ ప్రజలు నిద్రపోరాదు. అమెరికా సామ్రాజ్యవాదులు వియత్నాంలో సాగిస్తున్న కిరాతక యుద్ధానికి వ్యతిరేకంగా, వీరోచిత వియత్నాం ప్రజాయుద్ధానికి అండగా ఐక్య కార్యాచరణకు సోవియట్ ప్రభుత్వం యిచ్చిన పిలుపు నందుకుని, ప్రపంచంలోని ప్రజాప్రభుత్వాలన్నీ వీలమై అమెరికా సామ్రాజ్యవాదులను దావుదెబ్బకొట్టాలని విజ్ఞప్తి చేస్తున్నాం.

నాగార్జున సాగర్ మీదుగా ఒంగోలు, హైద్రాబాద్ రైల్వే లైను నిర్మాణం వీలయినంత జరగాలనీ, అప్పుడే నల్లగొండ జిల్లా ప్రాంతం అభివృద్ధికి అవకాశాలు ఏర్పడతాయనీ అందుచేత రైల్వేలైన్లు నిర్మాణాన్ని ప్రారంభించాలని నిడిమాండ్ చేస్తున్నాం.

నాగార్జునసాగర్ వద్ద మోటారు వాహనాల ఫ్యాక్టరీని నిర్మిస్తామని, ప్రభుత్వం ప్రకటించి చాలా కాలమయింది. కాని అది యింతవరకూ అమలులోకి రాలేదు. కాబట్టి మోటారు వాహనాల ఫ్యాక్టరీ నిర్మాణం ప్రారంభించాలని డిమాండ్ చేస్తున్నాం.

పశ్చిమ గోదావరిజిల్లా నరసాపురం సహకార సంఘాల శ్రీ లంకా సత్యనారాయణమూర్తి అధ్యక్షులుగా నూతన కార్యవర్గం ఎన్నికయింది.

## విద్యాధికారి వద్దకు హిందీ టీచర్ల రాయబారం

విజయవాడ, జూలై 20

ఆంధ్రప్రదేశ్ హిందీప్రచార సంస్థ అధ్యక్షులు శ్రీ యలమంచిలి వెంకటేశ్వరరావుగారి అధ్యక్షతను శ్రీయుతులు శ్రీ అడివి వెంకటేశ్వరరావు, అజ్జారి రాజయ్య, కావలి వీరభద్రరావు, టి. శేషయ్యదాసుగార్లు మొన్న రాష్ట్ర విద్యాధికారిని బందరులో కలుసుకొని మెమొరాండం అందజేశారు.

విద్యాధికారి శ్రీ ఎం. వి. రాజగోపాల్‌గారు విషయాలను సావకాశముగా వినినారు. హైస్కూలులో గ్రేడ్ 1 స్కేలు అమలు పరచుటకు ఉత్తరువులు పంపినట్లు తెలియజేశారు. సీనియర్ పండితులను సర్దుబాటుచేసి పెండింగులు యిస్తుంచుదమను, ఆప్షన్ ప్రయోగ రీత్యా హైస్కూళ్ళలో 100-5-150 స్కేలు అమలు పరచు విషయమునందును సానుభూతితో పరిశీలించవలసిన తెలియజేశారు

హిందీ నిర్బంధ పాఠ్యాంశముగానున్నచోట్లన్నింటా అన్ని పక్షములవారిని హిందీని కూడ విద్యార్థులు శ్రద్ధతో అభ్యసించి మంచి మార్కులు సంపాదించుకొనుటకు కృషి చేయవలయునని అందరు తల్లి దండ్రుల ప్రోత్సాహముండ సుందవలసిన ఉద్బోధించారు.

## రాజమండ్రి విలేకరులచే రైల్వే అభివృద్ధి తనిఖీయాత్ర

రాజమండ్రి, జూలై 20

దక్షిణ రైల్వే విజయవాడ, రాజమండ్రి డివిజన్లలో రాజమండ్రి విలేకరులకు విశాఖపట్నం, రాజమండ్రి, విజయవాడ, గూడూరు, రేణిగుంట, తిరుపతి స్టేషన్లలో జరిగిన అభివృద్ధిని చూపడానికిగాను ఈ నెల 20-23 తేదీలలో ఏర్పాటుచేసిన పర్యటన కార్యక్రమ సందర్భంలో రాజమండ్రి విలేకరులు 20 వ తేదీ సాయంత్రం ప్యాసింజరులో విశాఖపట్నం బయలుదేరారు.

విలేకరుల నిమిత్తం దక్షిణ రైల్వేవారు ఒక ప్రత్యేకపు భోగీని ఇచ్చారు రైల్వే అధికారులు ప్రత్యేకించారు, ఈ పర్యటనలో శ్రీయుతులు మద్దూరి హనుమంతరావు (మెయిల్), బృందం నాయకులు జి. రాజన్న (హిందూ) ఆర్. వి. పెద్దాపాల (ఆంధ్ర ప్రభ, ఎక్స్‌ప్రెస్) వరదా బ్రహ్మానందం (విశాలాంధ్ర) వత్తి శేషాద్రి (పి. టి. ఐ.) కపుబారి భాస్కరరావు, (ఆంధ్రజ్యోతి) మంచిరాజు చంద్రశేఖరం, (ఆంధ్రపత్రిక) గంధం సీతారామాంజనేయులు (సమాచార) పాలాటి అప్పారావు గారలున్నారు. (వి వి)

## కత్తిల కారణంగా వర్తకులపై శిక్షలు

### చట్టంలోని లోపాలకు నిరసనగా అమలాపురం వర్తకులచే హర్తాళ్

అమలాపురం, జూలై 20

తూర్పు గోదావరి జిల్లా అమలాపురం మునిసిపాలిటీ వారిచే ఆహార కత్తిల నిరోధక చట్టంక్రింద శ్రీ తటవర్తి సోమరాజు, శ్రీ సూలు సుబ్బాలమ్మగార్ల మీద అమలాపురం ప్రిన్సిపల్ మునసబ్ మేజిస్ట్రేటువారి కోర్టులో కత్తిల నిరోధక చట్టంక్రింద కేసులు పెట్టబడినవి. శ్రీ సోమరాజు అమ్మిన బటానీ పిండిలో కేసరి పిండి, శ్రీ సుబ్బాలమ్మ అమ్మిన సెనగ పిండిలో బటానీ కేసరి పిండి కలిసియున్న కారణంగా ప్రిన్సిపల్ మునసబ్ మేజిస్ట్రేటు శ్రీ వై. యల్. నరసింహంగారు జూలై 15 న తీర్పు చెప్పుతూ శ్రీ సోమరాజుకు 6 మాసములు కఠిన కారాగారము మరియు రూపాయల జరిమానాను, శ్రీ సుబ్బాలమ్మకు 1 రోజు కారాగారము మరియు రూపాయలు జరిమానాను విధించినారు. ముసిసిపాలిటీ తరపున శ్రీ బులుసు అప్పయ్యశాస్త్రి, వారు తరపున శ్రీ దుర్వాసి మార్కండేయులు, శ్రీ పాంగుమ్మి సూర్యారావు గార్లు వాదించారు.

గత నెలలోనూ మునిసిపాలిటీవారు ఆహారకత్తిల నిరోధకచట్టంక్రింద కేసులు పెట్టిన వరితంగా కేటమ్‌లోవండ్, కేటమ్‌పేరుండ్ గార్లకు మిఠాయిలో రంగు కలిసిన నేరమునకు చెరొక 2 మాసములు జైలుశిక్ష, చెరొక వెయ్యి రూపాయల జరిమానా విధించబడినది. శ్రీమతి గంటి మంగమ్మకు పాలలో నీళ్ళు కలిసిన నేరమునకు ఒక నెల కఠినశిక్ష వెయ్యి రూపాయల జరిమానాను విధించబడినది.

ఇంకా దాదాపు 10 కేసులు ఇటువంటి పెట్టబడి విచారణలో యున్నవి.

ఉత్పత్తిదారులు ఎక్కడో చేసిన ఆహారకత్తిలను వారినమ్మి చిల్లర వర్తకులైన తాము వలలో ఉన్న రోజులవల్ల శిక్షలు అనుభవించవలసి వస్తున్నదని వర్తకులు భావిస్తున్నారు. శిక్షలపట్ల ఆ వర్తకులకు సానుభూతిగా జూలై 16 పట్టణంలో బోజరుబోయిస్తు, కిరాణా, ఫ్యాన్సీ, కిట్టీకొట్లు మరియు వర్తకులందరు తమ దుకాణములను మూసివేసి హర్తాళ్ జరిపినారు.

కిరాణా మర్చంట్సు ఎసోషియేషన్ అధ్యక్షులు శ్రీ తిక్కిరెడ్డి పల్లి ఎర్రాజు కార్యదర్శి శ్రీ గొల్లపల్లి సూర్యనారాయణగార్లు ఎసోసియేషన్ తరపున, ఆహార కత్తిల నిరోధక చట్టంలో ఉన్న లోపాలను సవరణ చేయవలసినదిగా కోరుతూ, అమలాపురం రెవిన్యూ డివిజనల్ ఆఫీసరు అమలాపురం మునిసిపాలిటీవారికి ఒక మెమొరాండం సమర్పించారు.

## గమనిక

ఈ నెల 18 వ తేదీ ఏలూరులో ప్రచురింపబడిన ఒకలేఖలో, లేఖకు పేరు "సుందర సూర్యనారాయణ" అనుచు బదులు, "సత్యనారాయణ" అని పొరపాటు వార్తింది. పాఠకులు గమనింతురని సం॥

## చివరి కొమ్మలంటు - నాణ్యమైన మామిడి పండ్లను పండించే కొత్త విధానం

పండ్ల చెట్ల విషయంలో, చివరి కొమ్మ అంటుతోనే వృద్ధి కొత్తగా వచ్చింది. తిప్లీలోని ధారవ్యవసాయ పరిశోధన సంస్థ శాస్త్రవేత్తలు, విరగకాస్తున్న మామిడి, జామ చెట్లను చూచినట్లయితే, ఈ కొత్త పద్ధతి ఎంత జనప్రియ మయినదో గ్రహించవచ్చు. ఇక్కడి చెట్లలో కొన్నిటి వయస్సు మూడేళ్ళ కంటే ఎక్కువలేదు కూడా.

ఈ పరిశోధన సంస్థలో, పండ్ల తోటల పెంపకానికి సంబంధించిన నిపుణులు కొన్ని సంవత్సరాలపాటు ప్రయోగాలు జరిపి ఈ కొత్త విధానాన్ని కనిపెట్టారు. మామిడి కొమ్మలంటు విధానం కంటె ఇది చాగా సులభమైనది. దీనివల్లకారం. దేని నుండి బతికే అంటు తీసుకోదలచారో ఆ చెట్టుకు చివర కొమ్మను కోసి తెచ్చి, నాలుగేళ్ళో వున్న చిన్న మొక్కకు అంటు తొక్కుతారు.

ఇదివరదాకా అనుసరిస్తూన్న పద్ధతి ప్రకారమైతే, ఈ చిన్న మొక్కనే, పెద్ద చెట్టు దగ్గరికి తీసుకుపోవలసి వస్తూండేది. ఆ చెట్టుకనక బాగా ఎత్తయినదైతే ఈ మొక్కల నుంచి తొడ్డును, అనుగుమీరుపుంది పాలవారిగా నీళ్ళు పోయడం అవసరమౌతూండేది కూడా. ఇప్పటి కొత్తపద్ధతిలో మరో లాభం కూడా ఉంది. అంటు తీసుకోవలసిన పెద్ద చెట్టు తమ తోటలో లేకపోయి నప్పటికీ, దగ్గరున్న మరోతోట నుంచి, చెట్టు చివరి కొమ్మనుతోసి తెచ్చుకుంటే, స్వయంగా అంటుతొక్కుకోవచ్చు ఎవరైనా.

ఇంతేకాదు, పాతపద్ధతి ప్రకారం అంటు తొక్కినప్పుడు, మొక్కలలో సగానికి సగం సరికి పెద్దవ ద్యోదల్లా. ఈ కొత్తపద్ధతి ప్రకారం అంటు పెట్టినప్పుడు మొక్కలు 30-35 శాతంవరకూ బతుకుతున్నాయి.

అంటు తీసుకోవలసిన ఒకే ఒక్క చెట్టు నుంచి కొత్తపద్ధతి ప్రకారమయితే, అంటు తొక్కడానికిగాను ఎన్నో కొమ్మలు లభ్యమవుతాయి. పాత పద్ధతిలో ఇందుకు అవకాశంలేదు. మరొక సంగతి. కొత్త విధానం ప్రకారం, ఒక్క మొక్కను రెండు మూడు రకాల చెట్ల నుంచి అంటు తొక్కవచ్చు. ఇది పదవాదా ఇందుకు వీలుచేసికొడు. వీటన్నిటికీతోడు, పెనకటి పద్ధతిని అంటు తొక్కడానికన్నా ఖర్చులో దాదాపు నాలుగవ వంతు మాత్రమే అవుతుంది కొత్త పద్ధతిని అంటు పెట్టడానికి.

అయితే ఒక్కసంగతి, ఈ కొత్త విధానం జయప్రదం కావడమన్నది, సరియైన చివరి కొమ్మను ఎన్నుకోవడం పైనే ఆధారపడి ఉంటుంది. ఈ ఎన్నుకునే కొమ్మ వృద్ధి అయిపోవలసిన మించరాదు. మూడునెలలకు తక్కువ రాకూడదు. పల

# రేడియో

ఆదివారం — జూలై 24
శక 1888 ★ శ్రావణ 21

## విజయవాడ

357.1 మీ. (840 కిలోసై.)

ఉదయం: 6-00 వందేమాతరం, సుప్రభాతం, ప్రసారపరిశోధన; 6-10 భక్తిరంజని; 6-40 అం. వా: 6-45 సూక్తిముక్తావళి; 6-50 వాద్యగోష్ఠి; 7-00 తె. వా: 7-15 సంగీత శిక్షణ - సీనియర్లకు; 7-30 'ఆదుర బాబో'; 7-45 హిందీ పాఠము; 8-00 అం. వా: 8-15 హిం. వా: 8-30 'దొమ్మరిల్లు'; 8-45 ప్రసార సమాప్తి.

మధ్యాహ్నం: 12-30 ఎస్. సి ఎ. జగన్నాథాచార్యులు; 1-00 హై. రిలే; 1-30 అం. వా; 1-40 హిం. వా; 1-50 తె. వా; 2-00 ప్రసార సమాప్తి.

సాయంత్రం: 5-30 స్థానిక ప్రకటనలు; 5-35 లలిత సంగీతం - వద్యపఠనం; 6-00 అం.వా; 6-05 బాల్యబృందం; 6-15 ప్రాం. వా; 6-25 ప్రస్తుతాంశం; 6-30 వందనీయులు; 7-00 తె. వా; 7-15 చీకు; 7-25 ముఖ్యప్రకటనలు; 7-30 సరస వినోదిని; 7-45 మన సంస్కృతి ప్రవంతి - ప్రసంగము; 7-50 చిత్రతరంగిణి; 8-15 హిందీకార్యక్రమం; 8-30 లయవిన్యాసం; 9-00 అం.వా; 9-15 విమర్శనలు; 9-20 విరామ సంగీతం; 9-30 క్లాసికెట్; 10-30 అం.వా; 11-05 జన గణ మన - ప్రసార సమాప్తి.

## హైద్రాబాద్ - (ఎ)

405.4 మీ. (740 కిలోసై.)

ఉదయం: 6-00 వందేమాతరం, కార్యక్రమ వివరణ; 6-10 భక్తిరంజని; 6-40 అం. వా: 6-45 సూక్తిముక్తావళి; 6-50 వాద్యగోష్ఠి; 7-00 తె. వా; 7-15 సంగీత 7-30 అమరవాణి; 7-45 సుగం సంగీత్; 8-00 అం. వా; 8-15 హిం. వా; 8-30 సంగీతామృతం; 9-00 హిందీలో కరదంకార్యక్రమం: 10-00 మరాఠీ శ్రోతలకు; 10-30 కన్నడ శ్రోతలకు; 11-00 సమాప్తి.

మధ్యాహ్నం: 12-30 బధ్రోం కేలియే; 1-00 రంగవల్లి; 1-30 అం. వా; 1-40 చిత్ర పటీసే; 1-50 తె. వా: 2-00 వాతావరణ సూచన; 2-10 ఉ. వా: 2-20 బాలవినోదం; 3-00 వి. వలె; 4-00 ప్రసార సమాప్తి.

సాయంత్రం: 5-30 స్థానిక ప్రకటనలు; 5-35 వి. వలె: 6-00 అం. వా: 6-05 ప్రాం. వా - ఉర్దూ: (హైద్రాబాద్, కడపలు మాత్రమే) 6-15 ప్రాం. వా: 6-25 ప్రస్తుతాంశం; 6-30 వ్యావసాయిక విషయాలు; 7-00 తె. వా; 7-15 దీక్ష; 7-25 ముఖ్య ప్రకటనలు; 7-30 సరస వినోదిని; 7-45 మన సంస్కృతి ప్రవంతి - ప్రసంగము; 7-50 చిత్రతరంగిణి; 8-15 హిందీకార్యక్రమం; 8-30 లయవిన్యాసం; 9-00 అం.వా; 9-15 విమర్శనలు; 9-20 విరామ సంగీతం; 9-30 క్లాసికెట్; 10-30 అం.వా; 11-05 జన గణ మన - ప్రసార సమాప్తి.

## కడప

333.3 మీ. (900 కిలో సై.)
సాయంత్రం 5-30 నుండి రా॥ 10-35 వరకు శనివారములు మాత్రము
(సా॥ 5-30 నుండి రాత్రి 11-05 వరకు)

## విశాఖపట్నం

322.6 మీ. (930 కిలో సై.)
సా॥ 5-30 నుండి రా॥ 9-30 వరకు

89.42 మీ. (3355 కిలో సై.)
[హైద్రాబాద్ మాత్రమే]
ఉదయం: 6-30 హై.ఎ.వలె; 7-45 సమాప్తి.
49.02 మీ (6120 కిలోసై)
8-00 హై. ఎ. వలె; 9-30 ప్రసార సమాప్తి.
42.02 మీ. (7140 కిలో సై.)
[హైద్రాబాద్ మాత్రమే]
మధ్యాహ్నం: 12-30 గానసుధ; 1-00 హై. ఎ. వలె; 2-10 వయోలిన్; 2-20 హై. ఎ. వలె; 4-00 ప్రసార సమాప్తి.
60.12 మీ. (4990 కిలో సై.)
సాయంత్రం: 5-30 హై. ఎ. వలె; 7-00 తె.వా; 7-15 హై. ఎ. వలె; 9-15 విమర్శనలు; 9-20 విరామసంగీతం; 9-30 వి. వలె; 10-30 హై. ఎ. వలె; 11-05 వాతావరణ సూచన. జన గణ మన. ప్రసార సమాప్తి.

## మద్రాసు - (బి)

211.3 మీ. (1420 కిలో సై)

ఉదయం: 6-00 వందేమాతరం, మంగళ గానం; 7-00 తె.వా:(193.5 మీటర్లపైగూడా:) 7-15 మెల్లిశై: 7-30 చిత్రగానం; 8-45 ఆటవిడుపు; 9-30 కళారంగం; 10-00 హుషారు; 10-30 ప్రసార సమాప్తి.

మధ్యాహ్నము: 11-55 ప్రాంతీయ కైయిరిగళ్; 1-00 పాశ్చాత్య సంగీతం; 1-30 అం. వా: 1-40 హిం. వా: 1-50 తె. వా. 2-00 శ్రీ వెంకటేశ్వర కళ్యాణం - సంగీత మనోరథం; 3-10 ప్రసార సమాప్తి.
(5-30నుండి6-40వరకు 60.98 మీ.పైగూడా)

సాయంత్రం: 5-30 పాశ్చాత్య సంగీతం; 6-00 అం.వా: 6-05 ప్రాంతీయ కైయిరిగళ్. (193.5 మీటర్లపైగూడా) 6-20 వాతావరణ సూచన, స్థానిక ప్రకటనలు: 6-40 వీణ; 7-00 తె. వా: 7-15 వాద్య సంగీతం: 7-30 గీతమాలిక: 8-00 అంట్ల ప్రసంగం: 8-30 ఇతర ప్రాంత సంగీతం: 8-45 విరామసంగీతము: 9-00 అం. వా: 9-15 విమర్శనలు: 9-20 విరామ సంగీతం: 9-30 పాశ్చాత్య సంగీతం: 10-35 వాతావరణసూచన - జన గణ మన - ప్రసార సమాప్తి.

# గ్రూపులను రద్దుచేస్తూ సొసైటీలకు, అన్ని కల్లు దుకాణాల అప్పగింత

## ఖమ్మం జిల్లా కలెక్టర్ కు జిల్లా గీత పనివారి సంఘ విజ్ఞప్తి

ఖమ్మం, జూలై 21

ఈనెల 14 వ తేదీన ఖమ్మంజిల్లా కలక్టరును కొత్తగూడెం క్యాంపులో, ఖమ్మంజిల్లా గీతపనివారల సంఘ అధ్యక్షులు శ్రీ సంగెపు రామారావు తు కలుసుకుని, కల్లుదుకాణముల గ్రూపులను వెంటనే రద్దుచేస్తూ దుకాణములను గీతపారిశ్రామిక సహకార సంఘములకు కౌలుకు యివ్వాలని కోరుతూ ఒక మెమొరాండమును సమర్పించారు.

ఆ మెమొరాండం ప్రతి ఈ క్రింది రోజున ఖమ్మంజిల్లా అధ్యక్షుని సూచనింద తెలియచేయబడింది.

మెమొరాండంలో ఈ క్రింది విషయములు వున్నవి:

తెలంగాణా ప్రాంతంలో గీత కార్మికులు వలాబుమున్నర నుండి దుకాణముల వేలం పద్ధతిని రద్దుచేయాలని, గీత పారిశ్రామిక సహకార సంఘములకు దుకాణములను అప్పగించాలని చేస్తున్న ఆందోళన ఫలితంగా చివరకు ప్రభుత్వం అంగీకరించి గత 8 సంవత్సరములనుండి సహకార సంఘములకు దుకాణములను అప్పగించుచున్నది. కాని యిప్పటివరకు కూడా అన్ని దుకాణములను సహకార రంగములోకి తీసుకురాలేదు. అధికభాగము కల్లుదుకాణములు వేలం పాటకు పెట్టబడుతున్నవి. అంతేగాక, 10 నుంచి 20 లేక అన్నవి విడి దుకాణములను గ్రూపులుచేసి వేలం వేయుచున్నందున, అధికంగా బహిరంగ గీత కార్మికులు పద్నాలుగు పోటీని వేలం పాటలో ఎదుర్కోలేక తమ దుకాణములను వేలంలోగాని, సొసైటిద్వారాగాని తీసుకోలేక పోతున్నారు.

అందువల్ల గ్రూపులు చేయటం అన్యాయమని వాటిని వెంటనే రద్దు చేయాలని, పట్టణ దుకాణములకు ఆ పట్టణములో పరిపోవు చెట్లు లభించనిచో, విస్తారముగా వున్న వనములనుపెంచి వాటికి చెట్లను మాత్రమే ఎలాట్ చేయవచ్చని. దుకాణములను కలపవద్దని కోరారు.

1966 - 67 సంవత్సరము కు జిల్లాలో 57 కొట్ల దుకాణములను సొసైటీలకు కౌలు కివ్వాలని కోరారు. ఖమ్మం గ్రూపు నుండి కొత్తగూడెం, గోళ్ళపాడు, తెల్దారుపల్లి, మధిర గ్రూపునుండి వంగపాడు, బోనపాడు గ్రూపునుండి, ముష్టికుంట్ల, చిరునోములను విడదీసి సహకార సంఘములకు యివ్వాలని కూడా కోరారు.

## ముష్టికుంట్ల సొసైటీ అభ్యర్థన

ఖమ్మంజిల్లా, మధిర తాలూకా. ముష్టికుంట్ల గీత పారిశ్రామిక సహకార సంఘ అధ్యక్షులు శ్రీ బోయినపల్లి విశ్వనాథం బోనకల్లు గ్రూపునుండి ముష్టికుంట్ల, చిరునోముల దుకాణములను విడదీసి తమ సహకార సంఘమునకు కౌలుకివ్వాలని జిల్లా కలక్టరును కోరుతూ విజ్ఞప్తి పత్రం సమర్పించారు.

వి. వి

## ఏలూరు యువకుని మృతి హత్యా? ఆత్మహత్యా?

ఏలూరు, జూలై 20

ఈ నెల 6 తేదీన ఏలూరు నవరుపేట రైల్వేస్టేషన్ సమీపంలో రైలు పట్టాలపై కనిపించిన యువకుని శవం విషయంలో అతని మృతికి కారణం ఆత్మహత్యా, లేక హత్యయా అనే విషయంలో సంశయం కలిగింది. దీని నివారణకై పోలీసులు పాతిపెట్టబడిన ఆశవాన్ని బయటకు తీయించి పోస్టు మార్టంకు పంపించారు.

మృతుడు చిన్ని సూర్యనారాయణ అనే 19 ఏండ్ల యువకుడు. ఒక పాటోగ్రఫీమోలో పని నిమిత్తం మూడు మాసాల క్రితంఇక్కడకు వచ్చినట్లు, ఆ పోటోగ్రఫీమో యజమానికి అతడు బంధువుకూడా అయివున్నట్లు తెలియవచ్చింది.

సూర్యనారాయణ శవాన్ని మొదట ఎట్టి పోస్టుమార్టం జరపకుండా పాతి పెట్టడానికి అనుమతింపబడింది. ఆ తరువాత అతని బంధువులు చేసిన ఫిర్యాదును పురస్కరించుకొనడంతోపాటు, అతని మృతిని గురించి మున్సిపల్ రిజిష్టర్‌లోను, రైల్వే ఆధికారుల ఎదుట, శ్మశానంలోను పరస్పర విరుద్ధమైన వారణాలు సమోదుచబడినట్లుతెలియడంచేత, పోలీసులు ఇలా శవాన్ని వెలికి తీయించి పోస్టుమార్టం జరిపించినట్లు తెలుస్తున్నది. శవానికి చెందిన ధానాలు రసాయనిక పరీక్ష నిమిత్తం హైద్రాబాద్ కు పంపించారు. పోలీసులు దర్యాప్తు జేస్తున్నారు. (వి. వి.)

## పశ్చిమగోదావరి జిల్లాలో కిరోసిన్ ధరల నిర్ణయం

ఏలూరు, జూలై 19

పశ్చిమ గోదావరి జిల్లాలో వివిధ కేంద్రాలలో చిల్లరగాను, హోల్‌సేల్‌గాను కిరోసిన్ అమ్మకం జరపవలసిన ధరలను నిర్ణయించుచూ జిల్లా కలెక్టరు ఒక ప్రకటన జారీ చేశారు.

ఏలూరు, పోలవరం, చింతలపూడి, తాలూకాల్లో చిల్లర వర్తకులు లీటరు 51 పైసలకు, తాడేపల్లి గూడెం, భీమవరం, తణుకు, నర్సాపురం తాలూకాల్లో 50 పైసలకు అమ్మవలసివుంది.

హోల్‌సేలుగా కంపనీనుంచి కొనుగోలు చేయవలసిన ధరలను చిల్లర అమ్మకంలో 18.5 లీటర్లకన్నా పెద్ద కేంద్రాల్లో అమ్మవలసిన ధరను కూడా కలెక్టర్ నిర్ణయించారు.

(వి. వి.)

# ఆగ్నేయ రైల్వేలో సంచార శిక్షణాలయం

కలకత్తా, జూలై 20

దినదినాభివృద్ధిపొందుతున్నరవాణాఅవసరాల దృష్ట్యా శీఘ్రతరమైన శిక్షణ పొందిన సిబ్బందిని సమాహరించేటందుకుగాను ఆగ్నేయ రైల్వేలో ఒక సంచార శిక్షణాలయం నిర్మించబడింది.

క్రొత్తతరాల వేగస్టీమ్, హెచ్చు సంఖ్యలో ప్రస్తుతం పుపయోగంలోవున్న రైలుపెట్టెలు, వేగస్టీమ్, రవాణాలు యింకా వేగంగాను, సురక్షితంగాను నడపవలసిన అవసరం దృష్ట్యాను, క్యారేజీలు, వేగస్టీమ్‌ల నిర్వహణ, పోషణ, సౌకర్యాలను వృద్ధిపరచి ఉన్నత ప్రమాణాలలో హెచ్చుస్థాయి ప్రావీణ్యం కలిగిన పోషణ సిబ్బంది అవసరమయ్యేటట్లు చేశాయి. స్టేషన్ అధికారులు సూపర్‌వైజర్ల స్థానాలను భర్తీచేసేటందుకుగాను పనిపుప ఎత్తివేయబడిన రీడుస్‌వేతమేగాక పనిచేస్తున్న కార్మికులకు ప్రమోషనల్ మరియు రిఫ్రెషర్ కోర్సులద్వారా శిక్షణ యివ్వబడుతుంది.

ప్రదర్శన కొరకు మధ్యకోత కోయబడినవి, పనిచేసేవి సమానాలుగల ఈ మొబైల్ ట్రయినింగుకారు రైల్వేలో వివిధ డివిజన్లలోవున్న క్యారేజి, వేగన్ మెయింటెనెన్సు సిబ్బందికి పునశ్చరణ తరగతులలో శిక్షణ యిచ్చుట కుపయోగించబడుతుంది. దీనివలన వివిధ కేంద్రాలలో యిటువంటి శిక్షణ సౌకర్యాలను కార్యతంగా సమకూర్చ వలసిన అవసరం తప్పుతుంది. ఇంతేగాక ఒకే హెచ్చుతరు శిక్షణ అందరు పిట్టింగు సిబ్బందికి అందేటట్లుచేసి, శిక్షణ పొందేటందుకుగాను దీర్ఘకాలంపాటు హెచ్చుమంది సిబ్బందిఆదాయ పనిచేసే జాగానుండి యితర స్థలంలోకి వచలవెళ్ళి వుండ వలసిన అవసరంలేకుండా చేస్తుంది. వివిధ కేంద్రాలలో స్థానికంగా పుపయోగించబడుతున్న ప్రత్యేక రకపు రైలు పెట్టెలు, వేగన్లకు అవసరమయే విధమైన శిక్షణను సిబ్బంది కివ్వవీలుంటుంది.

ఈ సంచార శిక్షణాలయంలో ప్రదర్శన పటాలు, ఆపరేషన్ మరియు మెయింటెనెన్సు పేరన్సు అల్‌లు నూడనలు నిబంధనావళి పుస్తకాలు మొదలైన సరంజామావుంది. ఈ కారులో మోడల్ రూమును ప్రత్యేకగా ఒక సారి 20 మంది శిక్షకులు కూర్చునే లెక్చర్ రూము వుంది. ఇది కాక డిపోనుండి డిపోదు కోచి సంచారంలో వున్నప్పుడు యిద్దరు శిక్షకులు నివసించడానికి తగిన యేర్పాట్లు కూడా వున్నాయి.

# కప్పరాలతిప్పలో కత్తెరజాతి ప్రజలు గురించి విచారణ

కావలి, జూలై 19

ప్రకాశంజిల్లా పరితంగా నెల్లూరుజిల్లా రెవెన్యూ డివిజనల్ ఆఫీసరు కావలి తాలూకా జోగోలు మజరా కప్పరాలతిప్పలో తేదీలు 15, 16, 17 తేదీలలో క్యాంపు చేశారు. ఎరుకల, కత్తెరజాతి ప్రజలు తమ పడిపోయిన ఇండ్లు, శిథిలమైన గోడలు, పడిపోవుటకు తయారుగావున్న ఇళ్ళను చూపించి బ్రిటిష్ హయాములో కట్టిన దాని తప్పు తమకు యింకా పేరే మంచినీటి దాని లేదన్నారు. ప్రభుత్వం యిచ్చిన ఒక నిన్న చేతివృత్తి ఫ్యాక్టరీని కట్టించి, అందులో తమవంటి కల్పించినచో అటు సంఘానికి, యిటు ప్రభుత్వానికి ఏలాంటి కష్టములు సంభవించనవి, లేదేవారిని బోట కోవాల్సిన అగత్యంలేదని తెలియజేశారు.

ఆఫీసరు కప్పరాలతిప్పలోని ప్రతివీధికి పోయి అన్ని కుటుంబాలయిండ్లను చూచారు. జోగోలు గ్రామ కరణమును రికార్డులనూ పిలిపించి వారినడిగిన వివరాలు తెలుసుకొన్నారు.

గ్రామకరణం గ్రామపూర్వకముగా ఈ తత్రింది వివరముగా స్టేటుమెంటు యిచ్చి సమాధానాన్ని అందజేశారు:

"సర్వే నెంబరు 793 లో కప్పరాలతిప్ప 18 దుకాణాల 34 కెంట్లలో విస్తరించబడినది సర్వేనెంబరు 712 లో 33 యకరములు 23 కెంట్లలో, రివర్‌మేరకి సెటిల్‌మెంటు స్కూలు శిథిలమై, పైకప్పులేని ఉపాధ్యాయుల క్వార్టర్సు, మిషన్ జాతి శ్రీ జాతమ్మవారు కేంద్రం దిబ్బింగసుడ కట్టబడినవి. కప్పరాలతిప్ప సెటిల్‌మెంటునందు నివసిస్తున్న కత్తెర, ఎరుకలజాతి ప్రజలు బహుపేదవారు. కూలి, వ్యవసాయము, చేపలు అమ్ముకొనుట వారి జీవనాధారము. అల్లూరు స్వాంపు పరిటూలో నీరికి యివ్వబడిన భూములుబాగుపడుభూములు,సరిగాపండవు.అంతేగాక వరదలవల్ల పంటలు నష్టపోతున్నవి. గత్యంతరంలేక, దొంగతనాలకు దోపిడీలకు బయలుదేరుతారు. కత్తెర అనునది ఏ కుల జాతిజాలో లేనందున, కత్తెరజాతి విద్యార్థులు స్కూలుచదివినప్పటికి ఉద్యోగ అవకాశములు పొందలేక ఉన్నారు. వీరిమీద అశ్రద్ధచేయటంవల్ల విద్యావంతులు కూడా గత్యంతరంలేక దొంగతనాలకు పోవల్సి వస్తున్నది. వీరు కావుకమంటున్న యింత స్థలాలకు వారివారి స్వాధీనంలోనున్న ప్రకారం లేఅవుటు తయారుచేసి పట్టాలు యివ్వాలి. అలాగే సాగుచేసుకొనుచున్న శివాయిజమా భూములకు పట్టాలను యివ్వవలసివుంది."

తాలూకా వ్యవసాయ కార్మిక సంఘం కార్యదర్శి శ్రీ షేక్ ఖాసిం కప్పరాల తిప్ప విముక్తి జాతి సంఘ గ్రామకమిటి ముఖ్యులు శ్రీయుతులు గొట్టేటి వనంతం, పల్లె కొండయ్య, మేకల కంచెయ్య, ఆవుల దాసు, గొట్టేటి దుర్గయ్య, ఆవుల సుబ్బయ్య, తెప్రసాదరావుగార్లు జిల్లా రెవెన్యూ రికార్డుమేనేజరు ఆఫీసరుగారికి తగినమహాదారం తెల్పితోర్పడినారు

# పనుల్లేక, తిండిలేక పస్తులతో కటకట పడే పల్నాటి సీమ

## వెంటనే కరువు పనులు పెట్టించాలని కలెక్టరుకుకమ్యూనిస్టుపార్టీమెమొరాండం

మాచర్ల, జూలై 20

గుంటూరుజిల్లా పల్నాడు తాలూకాలో వెంటనే కరువు పనులను ప్రారంభించాలని కోరుతూ, తాలూకా కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ ఎం. అప్పిరెడ్డిగారు, మాచర్లలో మకాంచేసిన జిల్లాకలెక్టర్‌కు ఒక మెమొరాండం అందజేశారు.

అందులో ఇలాగున్నది:

"గుంటూరుజిల్లా పల్నాడు తాలూకాగత సం॥ వందలేక కరువుకు గురిఅయిన విషయం తమరుకనిపించేవే. పనులు మేత కూడా లేకపైతులు అనేకవాదనలు గలిగి అయినారు. ఈ సంవత్సరమూనా ఇంతవరకు ఒక్క పెద్దగుర్తాళ్ళ పిర్కాలోని కొన్ని గ్రామాలు తప్ప తాలూకా మొత్తంగా వర్షాలు లేనందున ప్రధాన పంటైన జొన్న నష్టం, నేలపైనగ, కంది వగైరా పంటలు విత్తనములు వేయలేదు. నీళ్ళు లేనందున ఇక పంటనుగే ఆశలూలేవు. పైతులు పనులు మేతలేక వేల సంఖ్యలో పశువులు అమ్ముకొనుట, కోతకు యిచ్చుట జరిగినది. పశునంపద ఈ సంవత్సరంలోనే తాలూకాలో సగం వంతు తగ్గినది. ఒకటారీ గడ్డిని పల్లపు ప్రాంతమునుండి తీసుకొని రావలయునన్న రూ. 400 గిట్టుచున్నది. ఒక జత ఎద్దులకు రోజుకు మేత ఖరీదు కనీసం రూ. 8 అగుచున్నది.

ఇక గ్రామాలలో వ్యవసాయ కార్మికుల పరిస్థితి దుర్గుడ్డుగాయున్నది. రైతులు పనులు లేవు, ప్రాణెట్టు పనులుకూడా దాదాపు పూర్తి అయినందున పనులు లేక అధిక వరలకు ఆహార పదార్థములు కొనలేక కాలం గడుపుచున్నారు. ప్రభుత్వం వెంటనేజోక్యము చేసుకొని ప్రజలను ఆదుకొనవలసిన బాధ్యత తీసుకొనవలయునని, అందుకుగాను, ఈ క్రింది కార్యక్రమాన్ని అమలుజరపాలని విజ్ఞప్తి చేస్తున్నాము.

(1) చౌకధాన్యం డిపోలు కనీసం ప్రతి గ్రామానికి ఒకటైనా ఏర్పాటుచేసి కంట్రోలు ధరలకు ధాన్యం, జొన్నలు, నూనెలు సప్లయి చేసి ధరలు పెరగకుండాచూడాలి. (2) రైతులకు విత్తనాలు అప్పులు మంజూరు చేస్తూ, లోగడ అప్పులు వసూళ్ళను అన్నీ ఆపాలి. (3) పశుగ్రాసం డిపోల ఏర్పాటు. (4) తాలూకా వ్యాపితంగా కరువు పనులు ప్రారంభించి ప్రజలకు పని చూపాలి. (5) ప్రతి పంచాయతీకి గ్రాంట్సు మంజూరుచేసి గ్రామాలలో పనులు చేయించాలి. (6) కో - ఆపరేటివ్ స్టోర్సులకు కంట్రోలు ధరలకు ధాన్యం, నిత్య జీవితావసర వస్తువులు విరివిగా సప్లయి చేయాలి. (7) గంగిరెడ్డిపల్లె, కిరిపాడు, కొత్తపల్లి కొత్తపుల్లారెడ్డి గూడెం చెరువు పనులు కాల్వలలో సహ పనులు పూర్తిచేసి రైతులకు ఉపయోగ పడునట్లు చేయాలి. దుర్గిపట్ల నెమిళ్ళగుండి ప్రాజెక్టును ప్రారంభించి పని మొదలుపెట్టించాలి. (8) పేదవరం మార్గంగా పెదగార్లపాటిమీదుగా కారంపూడికి మెటల్ రోడ్డునూ, ఏడుగు రాళ్ళబుండి వయా మొత్తంపాడు మీదుగా పేదవరంకు మెటల్ రోడ్ల పనులున్నూ. గొట్టిముక్కల నుండి గురజాలకు మెటల్‌రోడ్లున్నూ, కరువు పనులుగా చేయించాలి.

## మాచర్ల పట్టణ కమ్యూనిస్టుపార్టీ విజ్ఞప్తి

ఇదే సందర్భంగా మాచర్ల పట్టణ కమ్యూనిస్టుపార్టీ కార్యదర్శి శ్రీ టి. రామాంజనేయులు గారు కలెక్టరుకు మరొక మెమొరాండమిస్తూ క్రింది సూచనలు చేశారు.

(1) మాచర్ల లోని నాలు ముఖ్య వెంటర్లలో ప్రభుత్వం చౌక దుకాణాలు పెట్టించి అన్ని సరుకులు కంట్రోలు రేట్లు కందించాలి. (2) కరువు పనులు ప్రభుత్వం చేపట్టి ప్రజలచే పనులు చూపించాలి. (4) గడ్డిడిపోలను నెలకొల్పాలి. (4) గతపరదేశ పట్టణంలోని రోజుకు విపరీతంగా దెబ్బతినిపోవుచున్నవి. కనుక పంచాయతీకి ఎక్కువ మొత్తం గ్రాంట్లు మంజూరుచేసి రోడ్లపనులను కరువు పనుల క్రిందసాగించాలి. (5) పంచాయతీ పైపుల ఎత్తిన పట్టి కట్టలను చేసి పరదేశ గ్రామం దెబ్బతినకుండా, కరువుపనుల క్రింద ఆ పనిని చేపట్టాలి.

# తూ॥ గో॥ జిల్లా యువజన సంఘ నిర్ణయాలు

రాజమండ్రి, జూలై 20

తూర్పు గోదావరిజిల్లా యువజన సంఘ కార్యవర్గ సమావేశం ఇటీవల రాజమండ్రిలో శ్రీ జె. వి. ఆనంద్ అధ్యక్షతను జరిగింది. జిల్లాలోని వివిధతాలూకాల పరిస్థితిపై సభ్యులు నివేదించారు.

జూలై 31 వ తేదీన జిల్లా ముఖ్య కార్యకర్తల సమావేశం రాజమండ్రిలో జరపాలని నిర్ణయించారు. ప్రదేశ్ యువజన సంఘ కార్యదర్శి శ్రీ జి. వి. నారాయణరావు సమావేశానికి హాజరై నిర్మాణ విషయాలు, రచితర పరిస్థితులపై మాట్లాడారు. మెట్రిక్యులేషన్ ఎగ్జామినేషన్‌ఫీజు 50 నుండి 75 కి పెంచిన యూనివర్సిటీ తర్కమను నిరసిస్తూ, కార్యదర్శి శ్రీ సత్యారావు చెల్లారావుగారి తల్లి దృతికి సంతాపం తెలుపుతూ తీర్మానాలు చేశారు.

## శ్రీ సబ్బారపు చెల్లారావుకు మాతృవియోగం

రాజమండ్రి, జూలై 20

తూర్పుగోదావరిజిల్లా యువజన సంఘ కార్యదర్శి శ్రీ సత్యారావు చెల్లారావు తల్లి (60 సం) రక్తపోటు వ్యాధితో బాధపడుతూ జూలై 14 న ఉదయం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో మరణించారు.

పలువురు మిత్రులు, బంధువులు శ్రీ చెల్లారావు కుటుంబానికి సానుభూతి, సంతాపాలు తెలిపారు. (వి. వి)

# లేఖలు

## గ్రామ సభలు - చట్టం అమలు సూచనలు

మహాశయా,

పంచాయతీ చట్టం 6 సెక్షన్ ప్రకారం గ్రామ సభలు ఏప్రతి కనీసం రెండుసార్లు జరుగవలసియున్నది. చట్టమమలులోనికి వచ్చి 3 సం॥ లయినను యింకను కొన్ని పంచాయతీలలో గ్రామసభ ఒకటిజరగ జరుగలేదు. ఆటి సర్పంచ్‌లను విధి నిర్వహణ లోపము క్రింద తక్షణం తొలగించవలెను.

కొన్ని పంచాయతీ సర్పంచ్‌లు ప్రజలను మభ్యపెట్టి 'గ్రామ సభ' వద్దేలనిపించుచున్నారు. ఆదికారులే విషయము పట్టించుకొనుటలేదు. ఇదంతయు తంతుగానున్నది.

గ్రామ సభ జరుగు స్థలము, కాలము, తారీకు ప్రజలకు తెలియుటలేదు. దీనికి కారణము ఆయా సర్పంచ్‌లకు తెలుసు. గ్రామ సభలు జయప్రదము కావలెనన్న (1) ప్రస్తుత గ్రామసభ ప్రచార విధానముతో పాటు గ్రామ సభకు 3 రోజులు ముందునుండి గ్రామములో నలుమూలలా, టాం టాం ద్వారా స్థలం, తారీకు, ప్రయోజనము, బహుళ ప్రచారము చేయించవలెను. (2) గ్రామసభ విషయము కనీసము 500 మందికి తెలుపున్నట్టుల లిఖిత పూర్వకముగ పంచాయతీలో నుండవలెను. (3) గ్రామ సభకు ప్రస్తుతము కోరం నిర్ణయించలేదు. గ్రామ సభకు కోరం విధిగా నిర్ణయించవలెను. (4) పంచాయతీ బడ్జెట్ గ్రామసభలో ఉంచినగాని, పంచాయతీ సభ్యుల ఆమోదమునకు ఉంచవాదనే నియమముండవలెను.

సరియైన గ్రామసభల వలననే ప్రజాసంక్షేమ పంచాయతీ పాలనకు వీలని సర్పంచ్‌లు గుర్తించ గోరెదను.

ఇట్లు,
నమ్మురి సూర్యవెంకట రత్నం,
పంచాయతీ సభ్యురాలు,
కొత్తపేట, తూ. గో. జిల్లా.

## ఏడవపారం తప్పినవారికి మరల సీటు

మహాశయా,

ఈ నాటి విద్యా విధానం చాలా అవకతవకగా వున్నది. నేను ఏడవపారం పబ్లిక్ పరీక్షలో తప్పినవారికి కొన్ని హైస్కూళ్ళలో మరలవదువుకొనుటకు సీట్లు యివ్వటంలేదు కొన్ని స్కూళ్ళలో పుస్తకాలుకూడ యిచ్చినవి యిన్నవారికి మాత్రమే యిస్తున్నారు. కొన్ని చోట్ల అసలుయివ్వటంలేదు. అందువల్లచాలా మంది విద్యార్థులుబాధపడుతున్నారు.అంతేకాక ఏడవ పారం తప్పిన విద్యార్థులకు, కనీసం ఎస్. ఎస్. ఎల్. సి. తప్పిన విద్యార్థులకు కలిగించిన సౌకర్యములు కూడలేవు. నేడు మనదేశం ఎంతో పురోభివృద్ధికి రావలసి యున్నది. కాబట్టి తక్షణం. విద్యార్థులారా ఏడవ పారం తప్పిన విద్యార్థులకు ఎస్. ఎస్. ఎల్. సి. తప్పిన విద్యార్థులకు స్కూలులో సీటు యిచ్చే ఏర్పాటు చేయాలి.

ఇట్లు,
మోదుమూడి రామ,
మచిలీపట్నం.

## లేఖాంశం

ఇటీవల ఒంగోలులో జనసంఘ అధ్యక్షులు శ్రీ బలరాజ్ మధోక్ వచ్చినప్పుడు ఆహ్వాన సంఘములో తన పేరుకూడ వ్రాసినందనీ జనసంఘపార్టీకి తనకు ఏ లాంటి సంబంధములేదనీ వారు తన అనుమతి తీసుకొని ప్రకటించలేదనీ తెలుపుతూ శ్రీ చిమ్మిరి నరసింహారావు (అడ్వకేట్) ఒంగోలు నుండి వ్రాస్తున్నారు.

## వ్యవసాయ వస్తువులధరలు

విజయవాడ, జూలై 22

విజయవాడ రీజనల్ అగ్రికల్చరల్ మార్కెటింగ్ డైరెక్టరు 21 వ తేదీ నాడు అందజేసిన పత్రికా ప్రకటనలో కొన్ని గోలు చేయు బోకు ధరలు (ఒక క్వింటాల్ 100 కిలో గ్రాములు లేక 220½ పౌనులు.

### ధాన్యం

| | | 75 కి. | 100 కి. |
|---|---|---|---|
| నంబర్లు : | విజయవాడ | రు. 35-25 | 47-00 |
| " | కాకినాడ | 35-25 | 47 00 |
| " | చిత్తూరు | 35-25 | 47-00 |
| అప్పుడుప్పు : | విజయవాడ | 29-25 | 39-00 |
| " | తాడేపల్లిగూడెం | 29-25 | 39-00 |
| " | కాకినాడ | 29-25 | 39-00 |
| " | ఆముదాల వలస | 29-25 | 39-00 |
| సన్న కృష్ణకాటుకలు : | | | |
| | తాడేపల్లిగూడెం | 32-25 | 43-00 |
| సన్నాలు : | ఆముదాలవలస | 32-25 | 43-00 |
| మొలకొలుకులు : | నెల్లూరు | 35-25 | 47-00 |

| | | మిల్లు బియ్యం 100 కి |
|---|---|---|
| నంబర్లు : | విజయవాడ | 76-02 |
| " | కాకినాడ | 76-02 |
| అప్పుడుప్పు : | విజయవాడ | 69-45 |
| " | తాడేపల్లిగూడెం | 69-45 |
| " | కాకినాడ | 69-45 |
| " | ఆముదాల వలస | 69-45 |
| సన్న కృష్ణకాటుకలు : | | |
| | తాడేపల్లిగూడెం : | 69-73 |
| నంబర్లు : | చిత్తూరు | 76-02 |
| సన్నాలు : | ఆముదాలవలస | 69-73 |
| మొలకొలుకులు : | నెల్లూరు | 76-02 |

### పేరుశనగ

| | | |
|---|---|---|
| కాయలు | విజయవాడ | 147-82 |
| " | నంద్యాల | 164-02 |
| " | ఆదోని | 180-25 |
| " | విజయనగరం | 155-55 |
| పప్పు | విజయవాడ | 217-50 |
| " | నంద్యాల | 218-75 |
| " | ఆదోని | 221-00 |
| " | విజయనగరం | 237-33 |
| నూనె | విజయవాడ | 454-40 |
| " | నంద్యాల | 455-00 |
| " | ఆదోని | 452-50 |
| " | విజయనగరం | 475-55 |

### అపరాలు

| | | పావలి | కొత్తవి |
|---|---|---|---|
| కందులు : | విజయవాడ | 88-00 | |
| " | గుంటూరు | 88-00 | |
| " | ఆముదాలవలస | 80-00 | |
| మినుములు : | విజయవాడ | 110-00 | |
| " | గుంటూరు | 110-00 | |
| " | ఆముదాలవలస | 94-00 | |
| పెసలు | విజయవాడ | 100-00 | |
| " | గుంటూరు | 98-04 | |
| " | ఆముదాలవలస | 100-00 | |
| శనగలు : | విజయవాడ | 144-40 | |

### జొన్నలు

| | | |
|---|---|---|
| అనంతపురం | తెల్లవి | 61-21 |
| నంద్యాల | పచ్చవి | 64-10 |

### బెల్లం

| | | |
|---|---|---|
| హిందుపురం : | మొదటిరకం | 100-00 |
| " | మూడవరకం | 80-00 |
| చిత్తూరు | మొదటిరకం | 90-00 |
| " | మూడవరకం | 85-00 |

### తీడిపప్పు

| | | |
|---|---|---|
| పేటపాలెం | అమెరికన్ రకం | 1300-00 |
| " | దేశవాళి | 959-85 |
| " | బద్దలు | 813-54 |
| " | పుక్కలు | 695-43 |

### మిర్చి

| | |
|---|---|
| జి. 2. ఒకటవ రకం గుంటూరు | 500-00 |
| జి. రెండు 2. వ రకం " | 490-00 |
| జి. 2. తర్ల రకం | 400-00 |

### నెయ్యి

| | పల్నాడు | దేశవాళి |
|---|---

# ప్రజోద్యమాలను అణచేందుకు ప్రభుత్వ యత్నం

## కొత్తగా తలపెడుతున్న చట్టంపై శ్రీ భూపేష్‌గుప్తా విమర్శ

న్యూఢిల్లీ, జూలై 21

దేశంలో ప్రజాతంత్ర ఉద్యమాన్ని, ప్రజా పోరాటాలను అణచడంకోసం ప్రభుత్వం భద్రతా చట్టం పేరుతో నిరంకుశ శాసనం చేయబోతున్నదని హెచ్చరిస్తూ రాజ్యసభలో కమ్యూనిస్టు పక్ష నాయకులు శ్రీ భూపేష్‌గుప్తా నేడొక ప్రకటన చేశారు.

ప్రభుత్వం తలపెడుతున్న ఈ చర్య ప్రజాస్వామ్య వ్యతిరేకమైనదనీ, పచ్చినిరంకుశ చర్య అనీ ఆయన విమర్శించారు

పార్లమెంటరీ ప్రజాస్వామ్యాన్ని మన్నించే ఏ ప్రభుత్వం కూడా జనరల్ ఎన్నికలు జరుగనున్న తరుణంలో ఇలాంటి నిరంకుశ శాసనాలను తలపెట్టబోదని ఆయన పేర్కొన్నారు.

# మద్రాసుకు నిరంకుశ చట్టం

మద్రాసు, జూలై 21

రాష్ట్రంలో ప్రజా ఆందోళనను అణచడానికి కాంగ్రెసేతర రక్షణపేటతో త్వరలో మద్రాసు ప్రభుత్వం చట్టం చేయనున్నట్లు ముఖ్యమంత్రి కే కామరాజ్ పత్రికావిలేకరులకు తెలిపారు.

ఆయన ముఖ్యమంత్రుల సభకు హాజరైన తర్వాత నేటి మధ్యాహ్నం యిక్కడకు చేరుకున్నారు.

# ఆగస్టు 5 న గుంటూరులో రిక్షా సమ్మె

గుంటూరు, జూలై 21

గుంటూరు రిక్షా ట్రెడ్రర్ల సంఘాలో, రిక్షా యజమానులకు లోగడ సమర్పించిన ఒప్పందానికి విరుద్ధంగా పెంచిన అద్దెలను ఆగస్టు 4 వ తేదీలోగా యజమానులు తగ్గించకపోతే ఆగస్టు 5 వ తేదీన ఒకరోజు నిరసన సమ్మె చేయాలని నేటికక్కడ రిక్షా ట్రెడ్రర్ల యూనియన్ ఆంధ్రలో శ్రీ షేక్ కాసిం అధ్యక్షతన జరిగిన రిక్షా ట్రెడ్రర్ల, వర్కర్ల జనరల్‌బాడీ సమావేశంలో తీర్మానించారు.

ప్రస్తుతం రిక్షాట్రెడ్రర్లు నిత్యం పడుతున్నట్టు సమస్యలను వివరిస్తూ శ్రీ కె. రామచంద్రరావు ప్రసంగించారు.

తదనంతర కార్మిక నాయకులు కాసిన సమ్మెకు శ్రీ పట్టాభి నాగయ్య ప్రసంగిస్తూ రిక్షా ట్రెడ్రర్ల యూనియన్ బహుత అవసరాన్ని, అద్దెల పెంపుదలను అరికట్టడానికి అనుసరించవలసిన పద్ధతిని, లైసెన్సు లేని రిక్షా ట్రెడ్రర్లు లైసెన్సులు పొందే పద్ధతిని గురించి వివరించారు.

తదనంతర ఈ క్రింది తీర్మానాలు ఆమోదించబడినవి.

1. లోగడ కుదిరిన ఒప్పందానికి భిన్నంగా పెంచిన అద్దెలను తగ్గించాలి; (2) లైసెన్సు లేని రిక్షా ట్రెడ్రర్లకు వెంటనే ప్రభుత్వాధికారులు లైసెన్సులు యివ్వాలి; (3) లైసెన్సులేని ట్రెడ్రర్లకు రిక్షాలిచ్చి, అద్దెకుపంపే పద్ధతిని, యజమానులు మానుకోవాలి; (4) లోగడ జి. ఎస్. పి. వాగ్దానం చేసిన విధంగా రిక్షా లైసెన్సులను రిక్షా ట్రెడ్రర్లకు పంపిణీ చేయాలి; (5) లోగడ కుదిరిన ఒప్పందానికి భిన్నంగా యజమానులు పెంచిన అద్దెలను ఆగస్టు 4 వ తేదీలోగా తగ్గించకపోతే ఆగస్టు 5 న ఒకరోజు నిరసన సమ్మె చేయాలి; (6) పోలీసుల అక్రమచర్యలను నిరసిస్తూ తీర్మానించారు.

ఉత్తర వియత్నామ్‌పై అమెరికా దురాక్రమణ చర్యలను ఖండిస్తూ ఒక తీర్మానం, మాచెర్ల సినిమాలు కార్మికుల పోరాటాన్ని బలపర్చుతూ, సినిమాలు కంపెనీ యజమానుల మొండి వైఖరిని ఖండిస్తూ మరొక తీర్మానం, తెలంగాణ రిక్షా కార్మికుల విజయాన్ని హర్షిస్తూ మరొక తీర్మానం చేశారు.

# రాజీనామాల తలంపు విరమణ

## మంత్రి ఎ. సి. ప్రకటన

న్యూఢిల్లీ, జూలై 21

ఆంధ్రప్రదేశ్ మంత్రి వర్గంలోని సంజీవరెడ్డి వర్గీయులు తమ రాజీనామాల తలంపును నేడు విరమించుకొన్నారు

కాంగ్రెస్ అధ్యక్షులు కే కామరాజ్ సలహా మేరకు తాము తమ రాజీనామా తలంపును విరమించుకొంటున్నామని మంత్రి శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి ఇక్కడ పత్రికా విలేకరులకు తెలిపారు.

శ్రీ కామరాజ్‌తో మాట్లాడిన పిమ్మట, శ్రీ సుబ్బారెడ్డి ఈ విషయం ప్రకటించారు.

ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి ఇవ్వడానికి సిద్ధంగా ఉన్న వివరణ సమర్పించడమే ఏ రాజీనామా ఎత్తివైనా ఆంగీకరించడానికి సంతృప్తిగా వున్నారని ప్రకటించారు. అయితే ఆ పరిస్థితుల్లో తమవంటి కాంగ్రెస్ పార్టీ తనపట్ల విశ్వాసాన్ని ప్రకటించవలసిందిగా కోరుతున్నారని ఆయన అన్నారు.

తన మిత్రులు, ముఖ్యమంత్రి మరియు ప్రదేశ్‌కాంగ్రెస్ ఎన్నికల సంఘంలో పనిచేస్తూ తమ శక్తిమేరకు ఏకీకరణ అంశంలో తమ కోరికలను శ్రీ సుబ్బారెడ్డి మీకు ప్రాముఖ్యం చెప్పారు.

కేంద్ర మంత్రి శ్రీ సంజీవరెడ్డి, ఆ స్థానానికి పోటీగా ఎన్నిక జరిగే అవకాశం కలదని, అలా జరగకపోతే తన బలాన్ని ప్రదర్శించ గలనని అంటున్నారు.

ప్రదేశ్ ఎన్నికల సంఘంలో కాకఅయిన స్థానానికి సక్రమంగా ఎన్నిక జరిగేట్లు చేయడం ఇప్పటికిని కాంగ్రెస్ అధ్యక్షులు కోరగలరని శ్రీ సుబ్బారెడ్డి చెప్పారు.

ప్రస్తుతం ప్రదేశ్ ఎన్నికల సంఘంలో వున్న 8 మంది సభ్యులలో, ఆరు నల్గురు ఇరు వర్గాలు తప్పించడమే. 9 వ సభ్యుని ఎన్నిక విషయంలో ఇదివరకే ఎట్టుపట్టగానే వున్నాయి.

ప్రదేశ్ ఎన్నికల సంఘ 9 వ సభ్యుని ఎన్నిక సమయంలో తాను ఒక సరిహద్దును సంతరించవలసిన, ఈ ఎన్నికలో ఓటు చేసే హక్కుగలవారికాకపోతే తమకు అందజేయ లేదని తెలుగుదేశం మంత్రులు చేసిన ఆరోపణ ఏమీ విచారణ సల్పగలనని శ్రీ కామరాజ్ చెప్పినట్లు శ్రీ సుబ్బారెడ్డి వెల్లడించారు.

ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి మరుసటి రోజు కామరాజ్‌ను కలుసుకొని సంభాషించారు. ముఖ్యమంత్రి ఢిల్లీకి వచ్చిన అనంతరం ఆయన కామరాజ్‌ను కలుసుకోవడం ఇది రెండవసారి.

